సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


చరిత్ర సృష్టించిన విమ్స్!

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 14 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 41/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే...
# భయపడేలా ప్రభుత్వం చర్యలు

- ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ..వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయి
- తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు..ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తాం..
- ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించాం..ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటాం
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై.. 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదు...
- నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలి..ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా మార్చారు : మంత్రి లోకేశ్

..2వ పేజీలో



**అమరావతి:** ఏపీలోని వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే

## ఇంటర్మీడియట్ విద్యలో...
# సరికొత్త మార్పులు!

### ఇక ఏప్రిల్ నుంచే కొత్త విద్యాసంవత్సరం షురూ..!!

- ఇంటర్మీడియట్ బోర్డులో పలు కీలక సంస్కరణలకు పచ్చజెండా
- ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను
- ప్రభుత్వ జూనియర్ కాలేజీలవైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు
- ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను
- తయారుచేసేందుకు క్యాలెండర్‌లో కీలక మార్పులు



2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ బోర్డులో పలు మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ మేరకు కొత్త సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు.

**అమరావతి :** ఇంటర్మీడియట్ బోర్డులో పలు కీలక సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఈ మేరకు మంత్రి లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించాగా.. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజీలవైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారుచేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్‌లో కీలక మార్పులు చేపట్టారు.

**ఇంటర్మీడియట్ విద్యలోకి తీసుకువచ్చిన కొత్త సంస్కరణలు ఇవే..** ఇందులో భాగంగా జూన్ 1వతేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభంకానున్నాయి. అలాగే జూన్ 1కి బదులుగా ఏప్రిల్ 7 నుంచే ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభంకానున్నాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్

..2వ పేజీలో



## 2 లక్షల మందికి...
# నైపుణ్య శిక్షణ..

### మైక్రోసాఫ్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ

- ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏడాది వ్యవధిలో 2 లక్షల మందికి శిక్షణ
- ఐటీ, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం
- దాదాపు 2 లక్షల మంది రాష్ట్ర యువతకు అంతర్జాతీయంగా ఉద్యోగాలు వచ్చే విధంగా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇవ్వనుంది

..2వ పేజీలో

**అమరావతి :** యువతలో ఏఐ నైపుణ్యాలు పెంచేందుకు టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏడాది వ్యవధిలో 2 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, ఏపీఎస్ఎస్‌డీ ఎంవోయూ చేసుకున్నాయి. ఐటీ, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని





తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు
# ఎన్నిక ఏకగ్రీవం

**హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డికి సిఎం చంద్రబాబు
# ఆత్మీయ పలకరింపు


రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి
తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు
సాధించాలనేదే తన అభిమతం

## విద్యుత్ రంగంలో తొలి సంస్కరణలు తీసుకొచ్చింది..
# తెదేపానే..!

### "1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం..

- డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్‌మిషన్‌గా విభజించాం
- ఎనర్జీ ఆడిటింగ్ తీసుకొచ్చాం..
- కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం
- వ్యవసాయానికి యూనిట్‌కు వసూలు చేసే పరిస్థితి నుంచి
- శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకుంది తెదేపా ప్రభుత్వమే..
- 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉండేది
- కేంద్ర ప్రభుత్వం సహకారంతో దాన్ని సవాల్‌గా తీసుకున్నాను
- ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. 9 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తున్నాం
- విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని..
- వైకాపా ప్రభుత్వం లోటు పరిస్థితికి తీసుకెళ్లింది
- పరిశ్రమలు కరెంట్ వాడితే సర్‌ఛార్జీ విధించిన ఘనత ఆ ప్రభుత్వానిది
- రాష్ట్రంలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగింది
- 2019-24 మధ్య అసమర్థ పాలనతో రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయి
- ఆలోచన లేకుండా వైకాపా ప్రభుత్వం పీపీఏలను రద్దు చేసేసింది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో



**అమరావతి:** విద్యుత్ రంగంలో తొలి సంస్కరణలు తీసుకొచ్చింది తెదేపా ప్రభుత్వమేనని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. శాసనసభలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. "1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం.డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్‌మిషన్‌గా విభజించాం. ఎనర్జీ ఆడిటింగ్ తీసుకొచ్చాం. కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం. ఆనాడు తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలను చూసి సంతోషించాం. వ్యవసాయానికి యూనిట్‌కు వసూలు చేసే పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకుంది తెదేపా ప్రభుత్వమే. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉండేది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దాన్ని సవాల్‌గా తీసుకున్నాను. 2014 డిసెంబర్‌కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేసి.. జనవరి 2018 నాటికి మిగులు విద్యుత్ సాధించిన రాష్ట్రంగా మార్చాను. ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. 9 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తున్నాం. నేను 1995లో మొదటిసారి సీఎం అయ్యేసరికి 10 నుంచి 15 గంటల పాటు కరెంట్ కోతలుండేవి. పరిపాలన ఎలా ఉండాలో ఆలోచించా.. అందుకు అనుగుణంగా ప్రణాళికలతో ముందుకెళ్లా. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చాం. ప్రపంచం మొత్తం అధ్యయనం చేశా.. ప్రపంచ బ్యాంకు జీతగాడు అని నాపై విమర్శలు చేశారు" అని

# ఇంటర్మీడియట్ విద్యలో సరికొత్త మార్పులు!

**(మొదటిపేజి తరువాయి)** రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్‌లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుంచి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు. విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్ లో ఒక సబ్జెక్టును 2వ సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలల్లో ఎంబైపీసీ ప్రవేశపెట్టాలనే డిమాండ్‌కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు అంతర్భాగాలుగా 6 సబ్జెక్టులతో ఎంబైపీసీ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 సబ్జెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్‌తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి. ఇంటర్మీడియట్‌లో ఇప్పటివరకు రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఎ, బిలను ఇకపై ఒకే సబ్జెక్టుగా విలీనం చేయనున్నారు. అలాగే



బైపీసీ విద్యార్థులకు బోటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా సబ్జెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది. ఈఏపీసెట్, జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు. కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్ మెంట్ కోసం ఇంటర్మీడిటయట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాలప్రశ్నల్లో 10% తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు, ఖాళీలను పూరించే రూపంలో ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. NSQF స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్ ను ప్రవేశపెట్టనున్నారు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, NSQF స్థాయి ప్రకారం వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు. వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు

### విద్యుత్ రంగంలో తొలి సంస్కరణలు

## తీసుకొచ్చింది తెదేపానే..

**(మొదటిపేజి తరువాయి)** చంద్రబాబు అన్నారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని.. వైకాపా ప్రభుత్వం లోటు పరిస్థితికి తీసుకెళ్లిందని చంద్రబాబు మండిపడ్డారు. పరిశ్రమలు



కరెంట్ వాడితే సర్ఛార్జీ విధించిన ఘనత ఆ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందని సీఎం చెప్పారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీ అని చెప్పారు. 2019-24 మధ్య అసమర్థ పాలనతో రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైకాపా ప్రభుత్వం పీపీఏలను రద్దు చేసేసిందని.. ఆ విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందని గుర్తుచేశారు. దావోస్‌లోనూ దీనిపై చర్చ జరిగిందన్నారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజానా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డికి సిఎం చంద్రబాబు

## ఆత్మీయ పలకరింపు

**రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి**

**తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతం**

తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఎపి సిఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిశారు. చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ.. ఎలా ఉన్నారు.. ఆరోగ్యం ఎలా ఉంది.. చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు... ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు. ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్ధన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు చేసిన ప్రజా పోరాటాలను గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని...పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం ఈ వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి..తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## 2 లక్షల మందికి నైపుణ్య శిక్షణ..

**(మొదటిపేజి తరువాయి)** తయారు చేయడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. దాదాపు 2 లక్షల మంది రాష్ట్ర యువతకు అంతర్జాతీయంగా ఉద్యోగాలు వచ్చే విధంగా మైక్రోసాఫ్ట్ శిక్షణ



ఇవ్వనుంది. 50 గ్రామీణ ఇంజినీరింగ్ కాలేజీల్లో 500 మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనుంది. 10 వేల మంది విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో, 30 ఐటీఐల్లోని 30 వేల మంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఏఐ శిక్షణ ఇవ్వనుంది.

### వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా

## ప్రభుత్వం చర్యలు

**(మొదటిపేజి తరువాయి)** గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు.

## రాజధాని రైతులు, మహిళల కన్నీరులో వైకాపా కొట్టుకుపోయింది: బీఆర్ నాయుడు

**అమరావతి:** గత ప్రభుత్వ హయాంలో చేసిన మూడు రాజధానుల ప్రకటనతో అమరావతి ప్రాంత రైతుల వెంట ఉండాలని నిర్ణయించుకున్నానని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. రైతు బిడ్డగా అండగా నిలిచానని.. కేసులు పెట్టినా వెనుకడుగు వేయలేదన్నారు. వెలగపూడిలో రాజధాని రైతు ఐకాస ఆధ్వర్యంలో బీఆర్ నాయుడుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "చంద్రబాబు సూచన మేరకు రాజధాని రైతులతో సమావేశమయ్యాను. విజయవాడ, రాజమహేంద్రవరంలో పాదయాత్రలో పాల్గొన్నాను. అమరావతి లాంటి ఉద్యమం ఇప్పటి వరకు చూడలేదు. రాజధాని రైతులు, మహిళల కన్నీరులో వైకాపా కొట్టుకుపోయింది. ఉద్యమం విజయవంతం అయినందుకు శ్రీనివాసుని కల్యాణం నిర్వహిస్తున్నాం. ఈనెల 15న జరిగే కల్యాణంలో రైతులంతా పాల్గొనాలి" అని బీఆర్ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, జ్యోతుల నెహ్రూ, ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన విమ్స్!

### అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ చేసిన తొలి ఏపీ ప్రభుత్వాసుపత్రిగా రికార్డు

**వైద్యరంగంలో ఓ ప్రభుత్వాసుపత్రి చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలోనే తొలిసారిగా లివర్ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైంది. ఈ ఘనతను సాధించి రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయాన్ని నమోదు చేసింది విశాఖలోని విమ్స్. క్లిష్టతరమైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన వైద్యులు. ఓ వ్యక్తికి పునర్జన్మనిచ్చారు. ఈ సందర్భంగా విమ్స్ వైద్యులను అభినందించారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.**

వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తున్న క్రమంలో గతంలో ఎన్నాడూ జరగని విధంగా విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్- విమ్స్ వైద్యుల బృందం క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను సాహసోపేతంగా నిర్వహించి అరుదైన రికార్డును సృష్టించారు. కేవలం కార్పోరేట్ ఆసుపత్రుల్లోనే జరిగే అత్యంత ఖరీదైన అవయువమార్పిడి సర్జరీలను రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలోని వసతులను వినియోగించుకుంటూ లివర్ మార్పిడి శస్త్రచికిత్స చేపట్టి సరికొత్త చరిత్రను సృష్టించారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి కాలేయాన్ని సేరించి 40 ఏళ్ల వయసు గల వ్యక్తికి విమ్స్ వైద్యులు విజయవంతంగా కాలేయాన్ని అమర్చారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రి విశాఖ విమ్స్‌లో లివర్ మార్పిడి చేసి నూతన రికార్డును సైతం నెలకొల్పారు. ఈనెల 2వ తేదీన శ్రీకాకుళానికి చెందిన ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ కావటంతో ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు అవయవ దానంపై విమ్స్ డైరెక్టర్ రాంబాబు, జీవన్‌ధాన్ బృందం అవగాహన కల్పించారు. ఆ కుటుంబం అంతటి బాధలోనూ




పెద్ద మనసుతో అవయువదానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీనితో బ్రెయిన్‌డెడ్ అయిన ఆ వ్యక్తి నుంచి సేకరించిన కాలేయాన్ని.. ఈనెల 3వ తేదీన విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే లివర్ కోసం జీవన్‌ధాన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 40 ఏళ్ల వ్యక్తికి ప్రాధాన్యత క్రమాన్ని పాటిస్తూ.. తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తికి ఆయా లివర్‌ను అమర్చి పునర్జీవం పోశారు. విమ్స్ ఆస్పత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, అనస్తీసియా, జెనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన వైద్య బృందాలు సమన్వయంతో కాలేయాన్ని విజయవంతంగా అమర్చి ఆయా శస్త్రచికిత్సను విజయవంతం చేశామని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. విమ్స్ వైద్యుల బృందం ఈ సంకిష్టమైన సర్జరీను విజయవంతంగా పూర్తి చేయడంతో పాటు, కాలేయ గ్రహీత పూర్తిగా కోలుకున్నారు. ఈ నేపథ్యంలో విమ్స్ వైద్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రశంసించారు. అత్యంత కష్టమైన కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను విమ్స్ ఆస్పత్రిలో నిర్వహించి విజయవంతం చేసి మరోసారి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుకు, సమర్థతకు మచ్చుతునకగా నిలిచారని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాగే అవయవదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు సైతం ధన్యవాదాలు తెలిపారు. ఏపీలో తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాలేయ మార్పిడికి అవకాశం ఇచ్చిన వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణ బాబుకు ఈ సందర్భంగా విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కార్పొరేట్ ఆసుపత్రిల్లోనే కాదు.. ప్రభుత్వ ఆసుపత్రిలోనూ అవయవ మార్పిడి విజయవంతంగా చేస్తామన్న భరోసా కల్పించారు విమ్స్ వైద్యులు. కాస్త సదుపాయాలు కల్పిస్తే కార్పొరేట్ వైద్య సేవలకు తామేమి తక్కువ కాదని నిరూపిస్తామని మరోసారి రుజువు చేశారు.

# ఇఫ్తార్ విందుతో ప్రజాధనం వృథా!

### కేటాయించిన రూ.70 కోట్లను రద్దు చేయాలని సీఎం రేవంత్‌కు లేఖ

**రంజాన్ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇఫ్తార్ విందులకు రూ.70 కోట్లు కేటాయించడంపై కాంగ్రెస్ నేత డాక్టర్ లుబ్నా సర్వత్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిధులను మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని ఆమె సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గతంలో ఇఫ్తార్ పేరిట ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.**

రంజాన్ మాసం మొదలైపోయింది. ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన ఈ సమయంలో ప్రార్ధనలు, నమాజులు సర్వ సాధారణం. దానితో పాటు ముస్లింలంతా ఒక చోట చేరి ఇఫ్తార్ విందులు నిర్వహిస్తుంటారు. ప్రభుత్వాలు కూడా అధికారికంగా ముస్లిం



సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తుంటుంది. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అయితే తాజాగా ఈ ఇఫ్తార్ విందును రద్దు చేయాలని కోరుతో ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే లేఖ వెళ్లింది. రంజాన్ పవిత్ర మాసం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఇఫ్తార్ ఏర్పాటుకు గాను అక్షరాలా రూ.70 కోట్లు మంజూరు చేసింది. ఇఫ్తార్, దావత్ పేరుతో రూ.70 కోట్ల ప్రజా సంక్షేమ నిధులను దుబారా చేయవద్దంటూ కాంగ్రెస్ సభ్యురాలు, సామాజిక, పర్యావరణ కార్యకర్త డాక్టర్ లుబ్నా సర్వత్ లేఖ ద్వారా కోరారు. అవినీతిపరమైన మునుపటి బీఆర్ఎస్ పాలన పద్ధతిని అనుసరించడం ఆపాలని ఆమె కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఇఫ్తార్ విందుల పేరిట కోట్ల ప్రజాధనం వృథా జరిగిందని, ఇప్పుడు కూడా అదే పంథా కొనసాగించవద్దంటూ సీఎం రేవంత్ తో పాటు మంత్రి షబ్బీర్ అలీ, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిలకు విన్నవిస్తూ ఆమె లేఖలో కోరారు. అదే ప్రజాధనాన్ని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్, ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ఫర్ మైనారిటీస్ కు కేటాయించినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. అదే లేఖలో ప్రస్తావిస్తూ.. మీరు దేశంలోనే ఒక ప్రత్యేకత కలిగిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజల నుంచి, ప్రతిపక్షాల నుంచి సలహాలు, విమర్శలను పదేపదే కోరుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను దేశంలోనే ఉన్నతంగా ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. అంతేకాకుండా.. ఇఫ్తార్ అంటే ఏంటి..? ఎందుకు చేస్తారు..? లాంటి విషయాలపై కూడా వివరణ ఇచ్చారు. దయచేసి ఈ లేఖని పరిగణనలోకి తీసుకుని, అందులో పొందుపరిచిన విషయాలపై సమగ్ర విచారణ చేసి ఇఫ్తార్ విందుకు కేటాయించిన నిధులను రాష్ట్రంలో అవసరమైన కార్యక్రమాలకు వినియోగించాలని లుబ్నా సర్వత్ లేఖ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్ మెట్రోలో ఎంత లిక్కర్ తీసుకెళ్లొచ్చు.!

**ఏయే వస్తువులపై నిషేధం అంటే.?**

**హైదరాబాద్ మెట్రోలో తరచూ ప్రయాణిస్తున్నారా.? అయితే మెట్రో రైలులో ఏయే వస్తువులు తీసుకెళ్లవచ్చు..? ఏయే వస్తువులు తీసుకెళ్లకూడదు అనే విషయాలు మీకు తెల్సా..? ఒకవేళ తెలియకపోతే.. ఈ స్టోరీలో ఓ లుక్కేయండి. అన్ని విషయాలు మీకు తెలిసిపోతాయి.**




హైదరాబాద్‌లో మెట్రో రైలు వినియోగం విపరీతంగా పెరిగింది. ట్రాఫిక్‌ను ఛేధించేందుకు పౌరులు మెట్రోపై ఆధారపడుతున్నారు. దీంతో ప్రజా రవాణాలో మెట్రో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతీరోజూ లక్షల మంది ప్రయాణీకులు హైదరాబాద్ మెట్రోలో ప్రయాణం చేస్తున్నారు. అయితే మెట్రోలో ట్రావెల్ చేసేటప్పుడు ఏం తీసుకెళ్లొచ్చు.? ఏం తీసుకెళ్లకూడదు.? అనే అంశంపై అందరికీ పూర్తి అవగాహన లేదు. దీంతో కొన్ని సందర్భాల్లో నిషేధిత వస్తువులు తీసుకెళ్లి.. అక్కడి సిబ్బందితో గొడవ పడుతున్నారు. దీంతో ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు మెట్రో రైలు సంస్థ అన్ని స్టేషన్ల ఎంట్రన్స్‌లో నిషేధిత వస్తువుల జాబితాతో బోర్డులు ఏర్పాటు చేసింది.

**మద్యం:** సీల్ వేసి ఉన్న రెండు బాటిల్స్‌తో మీరు మెట్రోలో ప్రయాణించవచ్చు.

**పెట్స్:** పెట్స్‌తో(పక్షులు సహా) ప్రయాణం చేసేందుకు నో పర్మిషన్. కేవలం భద్రతా బలగాలు తీసుకెళ్లే జాగిలాలకు అనుమతి ఉంటుంది.

**గన్స్:** ఎయిర్ రైఫిల్, స్టన్‌గన్, మందుగుండు సామగ్రి, మంటలొచ్చే తుపాకీ, గన్ లైటర్, షాక్ ఇచ్చే పరికరాలతో మెట్రో ప్రయాణం నిషేధం

**పరికరాలు:** సుత్తి, గొడ్డలి, గడ్డపార, రంపం, 7 అంగుళాల కంటే పొడవైన స్క్రూ డ్రైవర్, కట్టింగ్ ప్లేయర్ వంటి పరికరాలను మెట్రోలో అనుమతించరు. వీటితో పాటు.. మనుషులు లేదా జంతువుల రక్తం.. ప్యాక్ చేయని చేపలు.. కుళ్లిన, ఎండిన, గడ్డకట్టిన మాంసం.. జంతువుల మృతదేహాలు, సీల్ వేయని మొక్కలు, పాడైన కూరగాయల పదార్థాలు, ఎరువులు, ఎముకలు, మాంసం కూడా మెట్రోలో తీసుకెళ్లడం నిషిద్ధం. యాసిడ్స్, రేడియోధార్మిక పదార్థాలు, విష పదార్థాలు కూడా వెంట తీసుకెళ్లడానికి అవకాశం లేదు. క్రాకర్స్, గన్? పౌడర్?, డైనమైట్, హ్యాండ్ గ్రనేడ్, ప్లాస్టిక్ పేలుడు పదార్థాలు తీసుకెళ్లేందుకు మెట్రో అనుమతి ఇవ్వదు. పొట్టి కత్తి, కత్తి, 4 అంగుళాల కంటే పొడవైన బ్లేడ్ కలిగిన కత్తి, 4 అంగుళాల కంటే ఎక్కువ పొడవు కత్తెరలు, మాంసం కోసే కత్తులు తీసుకెళ్లకూడదు. ఉపాధి రీత్యా వెంట తీసుకెళ్లే పనిముట్లు కూడా ఈ లిస్ట్‌లో ఉన్నాయి. కాబట్టి మెట్రో రైలులో ట్రావెల్ చేసే పాసింజర్స్ ఈ విషయాలు గుర్తుపెట్టుకుంటే బెటర్.

## ఓబులాపురం వద్ద ఆందోళనల ఘటన..

**తెదేపా నేతలపై కేసు కొట్టివేత**

**విజయవాడ:** ఓబులాపురం వద్ద అప్పటి తెదేపా నేతల ఆందోళనలపై నమోదైన కేసులను ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసింది. విచారణలో భాగంగా గురువారం పలువురు నేతలు విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఇక్కడికి వచ్చిన వారిలో మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు దేవినేని ఉమ, చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నాగం జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, తదితరులున్నారు. 2007లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తెదేపా నేతలు ఓబులాపురం గనుల పరిశీలనకు వెళ్లారు. దీనిపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. గత కొన్నేళ్లుగా తెదేపా నేతలు విచారణకు హాజరవుతుండగా.. నేడు కేసు కొట్టివేతతో విముక్తి లభించింది.

## విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం బడ్జెట్ కేటాయించినామని చెప్పడం

# కార్మికులను పరిశ్రమను నట్టేట ముంచేయడమే :సిఐటియు

**ధర్మవరం మార్చి 13 సూర్య న్యూస్** పట్టణం స్థానిక సిఐటియు ఆఫీసు నందు ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం




ప్రకటించిన బడ్జెట్ను కార్మికుల వేతనాలకు పరిశ్రమ నడపడానికి మాత్రమే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిఐటియు ఆఫీసు నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియుకో కన్వీనర్స్ టి అయుబ్ ఖాన్ ,ఎల్ ఆదినారాయణ, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఏ మారుతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కేటాయించిన బడ్జెట్ కేవలం గతంలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల కోసం మాత్రమే కేటాయించాలని, కార్మికుల వేతనాలు కోసం గాని, ముడి సరుకులు కొనడానికి కానీ, కేటాయించరాదని, కేటాయించిన బడ్జెట్ను ఖర్చు చేయరాదని కేంద్రమంత్రి కండిషన్స్ పెట్టడం జరిగిందని, పరిశ్రమ నడవాలంటే పాత బకాయిలు చెల్లించడం ఒకటే కాదని, పరిశ్రమలో ఉత్పత్తుల కోసం కష్టపడుతున్న కార్మికుల వేతనాలను కూడా చెల్లించాలని, పరిశ్రమ ఉత్పత్తులకు అవసరమైన ఇనుము ముడి సరుకులు కొనుగోలు చేయాలని ,పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర సిబ్బంది వేతనాలు చెల్లించే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలని ఆ విధంగా కాకుండా కేవలం పాత బకాయిల కోసమే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి మేము విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం బడ్జెట్ కేటాయించి నామని చెప్పడం, కార్మికులను, పరిశ్రమను నట్టేట ముంచేయడమే తప్పు. మరొకటి కాదని, కావున ఇప్పటికైనా పరిశ్రమ అభివృద్ధి కోసం అవసరమైన బడ్జెట్ను కేటాయించి, ప్రస్తుతం ప్రకటించిన బడ్జెట్ను కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాల చెల్లింపు కోసం, ముడి సరుకు కొనడానికి ఉపయోగించాలని సిఐటియు కమిటీ డిమాండ్ చేస్తూ రేపు కార్మికులను ప్రజలను కలుపుకొని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగునని సిఐటియు ఆఫీసు నందు పత్రికా ముఖంగా తెలపడం జరిగినది.

## కనుమరుకానున్న సాంఘిక సంక్షేమశాఖ

# బాలుర వసతి గృహం

**పర్మనెంట్ వార్డెన్ లేకపోవడమే ఇందుకు కారణం**

**చిలమత్తూరు మార్చి 13 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోనున్న సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతి గృహం తొందర్లోనే మూసివేస్తారా అనే ప్రచారం



మండలంలో జ్వరందకుంది ఇందుకు కారణం లేకపోలేదు పర్మనెంట్ ఉద్యోగులు ఇక్కడ లేకపోవడం వల్ల ఒకవేళ పర్మినెంట్ ఉద్యోగులు ఉన్న వాళ్ళు మా శాలరీలు మాకు వస్తే చాలు ఏది ఎటు పోతే మాకేమి అని హాస్టల్ను సర్వనాశనం చేస్తున్నారని చర్చించుకుంటున్నారు. పిల్లల పైన బాధ్యత లేకపోవడం వారిని పట్టించుకోకపోవడం ఒకప్పుడు 16 మంది పిల్లలు ఉండగా ఇప్పుడొచ్చిన ఇంచార్జ్ వార్డెన్ ఇప్పుడు ఆరు మందిని చేశాడు ఏమి అంటే ఎవరో రారు అని సమాధానం ఇస్తాడు స్థానికంగా ఉండి పల్లెల్లో పర్యటించి బాధ్యతగా మెలిగితే వస్తరు ఒకవేళ వారు వచ్చిన వారిపై దృష్టి పెట్టకుండా వాళ్ళను ఇష్టాను సారము తిడుతూ కొట్టుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఉన్నవారేనే టీసీలు ఇచ్చి పంపించేయడం జరిగిందని మిగిలిన పదిమందిలో కూడా నలుగురుని ఇష్టముంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండి అని తిట్టి వారు హాస్టల్ వదిలి వెళ్లిపోవడానికి ప్రధానమైన కారణంగా వార్డెన్ ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఆరు మంది పిల్లలతో హాస్టల్ భవనం ముయలేక తెర్చలేక కొత్తమిట్టాడుతున్నది. ఇ పాపం ఎవరిది? పట్టించుకునే నాధుడు లేక ఇష్టం వచ్చినప్పుడు టిఫిన్లు పెట్టడం ఇష్టం వచ్చినప్పుడు భోజనం పెట్టడం. ఒకొక సమయాలలో పక్కనున్న బీసీ వెల్ఫేర్ హాస్టల్లోను మిగిలిన భోజనం తీసుకువచ్చి ఇక్కడ ఉన్న ఆరు మంది పిల్లలకు వడ్డిస్తున్నారు అని సమాచారం. అంతేకాకుండా పిల్లలకి ఇచ్చే ఆహార పదార్థాలు వార్డెన్ సరైన సమయాలలో వారికి కేటాయించినంత యువక పోవడం పోవడం వల్ల కడుపులు మార్చుకొని బిక్కుబిక్కుమంటూ చూస్తున్నా వైనం, హాస్టల్లో పని చేసే వంటాఆమే పిల్లలను పెట్టింది తినే పడుండండి లేదంటే ప్రాణాలు తీస్తానంటూ బెదిరిస్తుందని సమాచారం. ఏదేమైనా ఒకప్పుడు కలకలలాడుతున్న సాంఘిక సంక్షేమ హాస్టల్ నేడు స్వార్థపరులైన హాస్టల్ వార్డెన్. మరియు వంట మనిషి ద్రోహం వల్ల నేడు హాస్టల్ కు పిల్లలు రావాలంటేనే భయపడుతూ మూసి వేసే పరిస్థితులు నెలకొన్నాయంటే ఈ పాపం ఇంచార్జ్ వార్డెన్. వంట మనిషిదే. ఇకనైనా సంబంధిత అధికారులు గానీ విప్లవ నాయకులు గానీ స్పందించి వీరిపై చర్యలు తీసుకోవాలని, హాస్టల్ కు పర్మినెంట్ వార్డెన్ స్థానికంగా ఉండే ఉద్యోగులను నియమించి హాస్టల్ మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి

# గుర్తింపు సంఘం కృషి చేయాలి

**మణుగూరు మార్చి 13 సూర్య న్యూస్:** మణుగూరు సింగరేణి పరిరక్షణ, పర్మినెంట్, కాంటాక్ట్ కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి సింగరేణి గుర్తింపు సంఘం



ఏఐటీయూసీ నాయకులు కృషి చేయాలని ఐఎఫ్టియు నాయకులు కోరారు. గురువారం మణుగూరు ఏరియా లో పర్యటించిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్ కు మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ కు బ్రాంచ్ కమిటీ సభ్యులకు స్థానిక సిపిఐ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ మణుగూరులో కొత్త బొగ్గు గనులకు అనుమతులు రాకపోవడం ఉన్న గనులకు విస్తరణ ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న కూనంనేని సాంబశివరావు ద్వారా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. రైతులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి న్యాయం జరిగేలా మణుగూరు ఓసి విస్తరణ అనుమతులతో పాటు కొత్త గనుల కు పచ్చ జెండా ఊపేలా తగు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నిజం చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ఓబి వర్కర్లకు హై పవర్ కమిటీ వేతనాలు, సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూడాలన్నారు. కొత్తగూడెం రీజియన్ స్థాయి ఆపరేటర్లకు గోదావరిఖని టిటిసి శిక్షణకు వెళ్లే కార్మికులకు రానుబోను ఓడి ఇవ్వాలన్నారు. మణుగూరులో మరో రెండు వందలు ఎంసి క్వార్టర్లు కూనవరం కాలనీలో నిర్మాణం చేపట్టేలా యాజమాన్యంతో జరిగే గుర్తింపు సంఘం చర్చలలో మాట్లాడి పరిష్కరించే దిశగా చూడాలని వినతి పత్రంలో కోరినట్టు ఆయన తెలిపారు.

# ఒక చేత్తో తింటూ మరో చేత్తో ప్రసాదం అమ్ముతున్న ఎండోమెంట్ సిబ్బంది

**తూర్పుగోదావరి /కోరుకొండ మార్చి13సూర్య న్యూస్:** పవిత్రమైన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణోత్సవాల సందర్భంగా అపచారం జరిగింది. స్వామివారి ఆలయ ప్రాంగణంలో ప్రసాదం అమ్మేటటువంటి సిబ్బంది ప్రసాదం అమ్ముతున్నటువంటి టేబుల్ వద్ద పకోడీ తెచ్చుకుని తింటూ మరో చేత్తో ప్రసాదాన్ని విక్రయించే పరిస్థితి నెలకొంది. దేవస్థానంలో పనిచేసేటటువంటి సిబ్బంది ఆచారాలను, పవిత్రతను పక్కనపెట్టి ఇలాంటి అపవిత్ర పనులు చేయడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎండోమెంట్ ఉన్నతాధికారులను భక్తులు కోరుతున్నారు.





# శాస్త్రీయ సలహా మండలి సమావేశం

**జగ్గయ్యపేట మార్చి13 సూర్య న్యూస్ :** డాక్టర్ కే.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ



విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకుల సమక్షంలో గురువారం కేవీకే లో 25వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీ.రంగా విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ శివన్నారాయణ మాట్లాడుతూ సాగు వ్యయం తగ్గించడం దిగుబడితో పాటు ఆదాయాన్ని పెంచడం వృత్తి నైపుణ్యా శిక్షణ కార్యక్రమాలు మరియు వర్మీ కంపోస్ట్ వినియోగం భూసార పెంపు విత్తన ఉత్పత్తి తదితర అంశాలపై శాస్త్రవేత్తలు దృష్టి సాధించాలని ఆదేశించారు. లాం పాం నుంచి వచ్చిన సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం రత్నం మాట్లాడుతూ రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సేవలు రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె అచ్యుత రాజు మాట్లాడుతూ ఈ శాస్త్రీయ సలహా మండలి సమావేశంలో 2025-26 కార్యచరణ మరియు 2024-25 పరిశోధనలలో ముఖ్యమైన అంశాలపై దృష్టి సారిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు వ్యవసాయ, ఉద్యాన, పశు మరియు ఇతర శాఖ అధికారులు వారి యొక్క అంశాలతో కార్యచరణ అభివృద్ధికి సూచనలు ఇచ్చారు.

# వైభవంగా 16రోజుల పండుగ

**మహానంది మార్చి13సూర్య న్యూస్ :** శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామి వారి 16రోజుల పండుగను కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.





ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని, ప్ర ధాన అర్చకులు అర్జున్ శర్మ ,అర్చకుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల తొలి రోజు చేసిన అంకురార్పణలో వచ్చిన మొలకలను క్షేత్రంలోని నంది తీర్థంలో(రుద్రగుండం) కలిపిన తరువాత చండీశ్వరుడు,అస్త్ర దేవతలతో రథం వద్దకు వెళ్ళి రథ దేవతలను ఉద్వాసన చేసి విశేష నైవేద్యాలు సమర్పించడం జరిగింది. మహాశివరాత్రి రోజున జరిగిన శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల కళ్యాణ, బ్రహ్మోత్సవ దీక్ష నేటితో పూర్తవుతుంది.ఈ సంవత్సరం మొలకలు బాగా రావడం జరిగింది.దీనివలన రాబోవు సంవత్సరం మంచి వర్షాలు పడి చక్కటి పంటలు పండి రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.ప్రజలు సుఖంగా ఉంటారు అని ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. 16 రోజుల పండుగ సందర్భంగా శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామి వార్లకు చీర సారె సమర్పించిన మహిళా భక్తులు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ మధు, సుబ్బారెడ్డి, శశిధర్ రెడ్డి, లక్ష్మయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా

# పూజారి జ్యోతి ఎన్నిక

**మణుగూరు మార్చి 13 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో పూజారి జ్యోతిని



జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. జిల్లాలోని ప్రకృతి కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా కమిటీ సమా వేశంలోకి తెలంగా ణ రాష్ట్ర జానపద కళా కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య, జిల్లా ఇన్చార్జి రాయబారపు రవిబాబు పాల్గొని, జిల్లా అధ్యక్షులుగా షకీల్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జానకి రామ్, జిల్లా కోశాధికారిగా కాసిం, జిల్లా ఉపాధ్యక్షురాలుగా పూజారి జ్యోతిని నియమించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో కళాకారులు ఐక్యత లేకపోవడంతో ఎన్నో ఉపాధి కల్పన మార్గాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య మాట్లాడుతూ అడగంటి పోతున్న జానపద కళలను, కళారూపాలను ఒకే వేదికపై తెచ్చి, వాటికి పూర్వ కల్పించాలని లక్ష్యంతో ఈ సంఘం పని చేస్తుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు, ప్లే బ్యాక్ సింగర్స్, సింగర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు జడ్.పి. హెచ్. ఎస్ పాఠశాల

# హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

**పాఠశాలలో మరమ్మతులు తక్షణం ప్రారంభించాలి**

**సాయిరాం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు**


**చిలమత్తూరు మర్చి 13 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న స్థానిక జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో గత కాలం గా విద్యార్థులు అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని.ప్రధానంగా విద్యార్థుల కు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని క్లాస్ రూమ్ లో కనీసంమైన ఫ్యాన్లు,లేవు కాల కృతాలు తీర్చు కొనుటకు మరుగుదొడ్లు,ఉన్న పరిశుభ్రత పాటించక కంపు కొడుతున్నాయి, పిల్లలు త్రాగడానికి కనీసం త్రాగు నీటి సౌకర్యంలేదు, అడిగేవాడు లేడని పాఠశాల హెచ్. యం. ఆడిందే అట, పాడిందే పాట గా మారిందని పాఠశాల లో అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే సదుపాయాలు కల్పించాలని పాఠశాల హెచ్ఎం కు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పలుమార్లు తెలియజేసిన,హెచ్ఎం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. కావున, తక్షణం విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న హెచ్ఎం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కమిటీ సభ్యుడు సాయిరాం గురువారం పాఠశాల తనిఖీలో భాగంగా పేర్కొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**మహానంది మార్చి13 సూర్య న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని



ఉదయభాను పూజలు నిర్వహించారు. గురువారం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వ హించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, జనసేన నాయకులు మిద్దె శివ, నల్లబోతుల మల్లికార్జున, జగన్ ప్రసాద్, గురునాథ్, శివ, కిరణ్, సలీం, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండండి :సీఐ.రెడ్డప్ప


**ధర్మవరం మార్చి 13 సూర్య న్యూస్** పట్టణం లో ఇందిరమ్మ కాలనీ.కేతిరెడ్డి కాలనీ దుర్గా నగర్, సత్యసాయి నగర్,సుందరయ్య నగర్, మారుతి నగర్, రాంనగర్,గుట్ట కింద పల్లి ఇళ్ల



వద్దకు బిచ్చగాళ్ల రూపంలో వచ్చి నగలు అపహరిం చడం మోసపూరిత మాటలు చెప్పి మోసం చేయడం. కేటుగాళ్లతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండండి. వేసవికాలంలో ఇంటికి తాళాలు వేసిన ఇల్లు రాత్రి సమయంలో బాగా నిద్రిస్తున్న సమయంలో దొంగతనాలు చేయడం దొంగలకు టార్గెట్ పలు రకాల వేషధారణలతో వచ్చి నమ్మించి మోసం చేసే వారితో జాగ్రత్తగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రెండవ పట్టణ సీఐ రెడ్డప్ప ప్రజలకు అవగాహన కల్పించారు.

# ధర్మసంస్థాపనార్థ అంతర్జాతీయ పార్టీ పత్రికా సమావేశం

**నెల్లూరు మార్చి 13 సూర్య న్యూస్. :** ఆవరించి ఉన్న దుర్మార్గాన్ని అంతమొందించి ధర్మసంస్థాపన గావించడమే ప్రధాన లక్ష్యం అని ధర్మసంస్థాపనార్థ అంతర్జాతీయ పార్టీ వ్యవస్థాపకులు బాలాజీ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. నెల్లూరు జిల్లాలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు ధర్మసంస్థాపనార్థ పార్టీ వ్యవస్థాపకులు పత్రికా సమావేశంలో మాట్లాడారు.. సమాజంలో 80% నీచపు లక్షణాలు కలిగిన మానవులు ప్రభుత్వాలు దుర్మార్గులకు ఆలోచన కలిగి ఉన్నాయని త్వరలో ఇలాంటి దుర్మార్గపు అంతమొందించే విధంగా కృషి చేస్తామని చెప్పారు.ప్రపంచ ధర్మస్థాపన పర్యటనలు వాటిపై అన్ని దేశ నాయకులతో చర్చించి, ఆ దేశాల్లో ధర్మసంస్థాపన పార్టీని రిజిస్టర్ చేసి ధర్మకార్యాలు చేపట్టి రూలింగ్ లోకి తీసుకువచ్చేంత వరకు కృషి చేస్తామని వారు తెలిపారు. ధర్మసంస్థాపన పార్టీ రూలింగ్ లోకి వస్తే అమలు చేయబోయే కొన్ని అంశాలను వాళ్ళు వివరించారు. గోమాతను విశ్వమాతగా ప్రకటిస్తామని, గోవధ నిషేధం మొదటి సంతకముగా చేస్తామని దశలవారీగా జీవన నిషేధిస్తామని చెప్పారు. ఇండియా పేరును తొలగిస్తామని




సనాతన ధర్మం నూ దేశంలోనే రెండో సంతకంగా పెడతామని వారు చెప్పారు ప్రతి మనిషి సృష్టి నిర్దేశానుసారం విలువలతో ఎంతో బతకాలో తెలిపే ధర్మ జీవన గ్రంధాన్ని ఇస్తామన్నారు. వాటిని మీరైతే ఎదుర్కొనే శిక్షలు అందులో తెలియజేయబడతాయని అని చెప్పారు.గాంధీజీ కారాగారాలను శిక్షలను అమలు చేసే విధంగా మాత్రమే చెబుతున్నారని అప్పటికి మారకుంటే శిక్షిస్తామని తెలిపారు.దుర్మార్గుల ప్రజల్లోనే కాదు పాలకొల్లులో కూడా ఉన్నారని ప్రభుత్వ యంత్రాంగంలో కూడా న్యాయ శాఖలో కూడా ఉన్నారని వారు ముక్తకంఠంతో ఖండించారు.. అలాగే నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు వ్యవసాయానికి అత్యున్నత వ్యాపారంగా ప్రకటిస్తామని గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని అన్ని వసతులు గ్రామాల్లో కల్పిస్తామని 24 గంటలు కరెంటు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు గ్రామాల్లో నివసించే వారికి 50 శాతం టాక్స్ తగ్గిస్తామని అవసరానికి మూడు లక్షల వరకు షూరిటీ లేకుండా బ్యాంకు నుంచి తొలగి తీసుకునేలా జీవో తీసుకొస్తామని చెప్పారు. ఏ దేశం ఎదగాలన్నా పాడిపంట విద్య వైద్యం వ్యాపారం డెవలప్మెంట్ అవ్వాలని దానికి పూర్తిగా సహాయక సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా బాలాజీ నలిని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 14 మార్చి, 2025

# రిషి హై స్కూల్లో హెూలీ సందడి

**రైల్వే కోడూరు మార్చి 13 సూర్య న్యూస్ :** శ్రీ రిషి ఈఎం యు పి స్కూల్ ఓబులవారిపల్లె నందు ముందస్తు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ తోట





యువరాజా తెలియజేయడం జరిగినది ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది శివుడి కామ దహనం హెూళికా దహనం రాధాకృష్ణుల రంగుల ఆటల ఈ పండుగ ప్రాముఖ్యతను పెంచుతుంది హెూలీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగ కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని ఆయన తెలియజేయడం జరిగినది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ హెూలీ పండుగ చలి కాలానికి వీడ్కోలు చెప్పి వసంత ఋతువులు ప్రారంభాన్ని సూచిస్తుంది ఈ సమయంలో కొత్త పంటలతో అన్నీ పొలాలన్నీ నిండి ఉంటాయని రైతుల ఇంట ఆనందం వెల్లి విరుస్తుందని ఈ కారణంగా హెూలీని వసంత మహెూత్సవం లేదా కామ మహెూత్సవం అని అంటారు ఆమె తెలియజేయడం జరిగినది ప్రతి సంవత్సరం మా పాఠశాలలో హెూలీ అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలియజేయడం జరిగినది ఈ రోజున విద్యార్థులు హెూలిక హిరణ్యసుడు ప్రహ్లాదుడు బొమ్మలను వేయించడం జరిగినది తదనంతరం హెూళికా దహన కాండను నిర్వహించడం జరిగినది తరువాత విద్యార్థులందరూ రంగులు చల్లుకొని పూసుకుని ఎంతో ఆనందంగా ఈ పండగను నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో ఆనంద ఉత్సాహాలతో హెూలీని ఐక్యమత్యంతో జరుపుకోవడం జరిగినది.

## గ్రామపంచాయతీ కార్యదర్శులకు

# పని భారం తగ్గించాలి

**చింతలపూడి మార్చి 13 సూర్య న్యూస్:** మండలం లో గ్రామపంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని కోరుతూ మండల కార్యదర్శి అసోసియేషన్ తరపున ఎంపీడీవో



కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆర్.కుమారస్వామి మాట్లాడు తూ ప్రస్తుతం 13 రకాల సర్వేలు చేస్తున్నట్టు తెలిపారు. సర్వేలతోపాటు ఇంటి పన్నులు, నీటి పన్నులు,వసూలు చేయ డంలో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని ప్రభుత్వం ఇంకా 26 రకాలు సర్వేలు చేయాలని ఒత్తిడి చేయడం వల్ల విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు మానసికంగా శారీరకంగా అలసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం సర్వేలను తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సంఘం అధ్యక్షులు కుమార్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాణి, వసంత ప్రసాద్ మరియు ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.


## నెల్లూరు లో ట్రాఫిక్ విపరీతంగా

# పెరుగుతున్నందున ఆర్టీసీ

**ఆత్మకూరు బస్టాండ్లను విశాలమైన ప్రాంతంలోకి తరలించాలి**

**శాసనమండలిలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**నెల్లూరు మార్చి 13 సూర్య న్యూస్** నెల్లూరు లో ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్నందున ఆర్టీసీ ఆత్మకూరు బస్టాండ్లను విశాలమైన ప్రాంతంలోకి తరలించాలి.శాసనమండలిలో



ప్రభుత్వాన్ని కోరారు నెల్లూరు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.గురువారం ఏపీ శాసనమండలి సమావేశాలలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2006 నుంచి నెల్లూరు నగరం విస్తరించి మహానగరంగా అభివృద్ధి చెందుతు న్నందున నెల్లూరులో ట్రాఫిక్ సమస్య ఎక్కువైందన్నారు.నెల్లూరు నగరంలో ఉన్నటువంటి ఆర్టీసీ బస్టాండు, ఆత్మకూరు బస్టాండ్లను ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా గతంలోనే వాటిని ఇతర ప్రాంతాలకు మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు.కానీ ఇప్పటివరకు నూతన బస్టాండ్ల ఏర్పాటుకు అడుగు ముందుకు పడలేదన్నారు.నెల్లూరు నగరంలో ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండు, ఆత్మకూరు బస్టాండ్ ను నెల్లూరు నగరం వెలుపల నూతన బస్టాండ్ లను నిర్మించి వాటిని అక్కడికి తరలించాలని కోరారు.ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్లను సిటీ బస్టాండ్లుగా వినియోగించుకుంటే ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చని ప్రభుత్వానికి తెలియ చేశారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికిలి సభకు

# బయలుదేరిన పామిడి వాసులు

**పామిడి మార్చి 13 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా అధ్యక్షుడు మరియు అహౌడా చైర్మన్ టి.సి వరుణ్ మరియు గుంతకల్ నియోజకవర్గం నాయకుడు వాసగిరి




మణికంఠ ఆధ్వర్యంలో పామిడి, గుత్తి, గుంతకల్ జనసేన శ్రేణులు పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ సభకు వెళ్లేందుకు సిద్ధమైన బస్సులు. తుపాన్ వెహికల్స్ పెద్ద ఎత్తున వేల సంఖ్యలో వెళ్లడం జరిగినది జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి సభగా ఆవిర్భావ దినోత్సవాన్ని జయకేతనంగా పేరు నామకరణం చేయడం జరిగినది ఈ అనంతరం వాచగిరి మణికంఠ పామిడి మండల నాయకులు మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభకు దాదాపుగా పది లక్షల నుంచి 15 లక్షల దాకా కలిసే అవకాశాలు ఉన్నాయి ఈ కార్యక్రమానికి పామిడి పట్టణం నుంచి దాదాపుగా వందల సంఖ్యలో బయలుదేరడం జరిగింది జనసేన పార్టీ సీనియర్ నాయకులు, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, శరత్ బాబు, మునగల అనిల్ కుమార్, లాలుస్వామి, షేక్షావలి, ప్రతాపు, నక్కల నవీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడు లేని విధంగా రైల్వేకోడూరు నియోజక వర్గం అభివృద్ధి జరగబోతుంది

## చిగురుపాటి ధనుంజయనాయుడు

**రైల్వే కోడూరు మార్చి 13 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు ఐటి శాఖ మంత్రి లోకేష్, ముక్కా రూపానంద రెడ్డి సారధ్యంలో కూటమి



ప్రభుత్వం వచ్చి కేవలం9 నెలలు అయినప్పటికీ చెప్పిన ప్రతి హామీని ఒక్కక్కటిగా కూటమి ప్రభుత్వం అమలుచేస్తూ వస్తున్నారు అని టీడీపీ తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగురుపాటి ధనుంజయనాయుడు తెలిపారు.రైల్వేకోడూరు లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైల్వేకోడూరు ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి 25 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి లోకేష్ సారధ్యంలో ఈ రైల్వేకోడూరు నియోజక వర్గాన్ని పోరాడి గెలిపించి నియోజక వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రామాలకు రైల్వే కోడూరు కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రూపనంద రెడ్డి ముక్కా రూపానంద రెడ్డి అన్ని మండలాలు గ్రామాల్లో రోడ్లు, ముఖ్యంగా కోడూరు టౌన్ లో డ్రైనేజీ, పారిశుధ్య పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు



కొద్ది కాలములోనే అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం దూసుకు పోతుందిఅనిచిగురుపాటిధనుంజయనాయుడు తెలిపారు.రోజు ఎంతో మంది ప్రజలు ప్రభుత్వం పథకాల పరంగా, వ్యక్తిగత సహాయాలు కోసం రైల్వేకోడూరు ఇంచార్జి రూపానందరెడ్డిని, ఒక వేళ ఆయన అందుబాటులో లేకపోతే ముక్క వరలక్ష్మి ని, సాయివికాస్ రెడ్డి ని కలసి తమ వ్యక్తిగత భాధలు , గ్రామ సమస్యలు చెప్పుకుంటున్నారని వాటిని సమస్యలు ఎంతో సమర్ధవంతంగా పరిష్కరిస్తున్నారని ఆయన తెలిపారు .ముఖ్యంగా ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి ప్రభుత్వం నుండి సహాయం , రైతులకు సమస్యలు ఇంచార్జి సానుకూలంగా విని పరిష్కరిస్తున్నారంటే ఎంతో గొప్ప విషయం అని చిగురుపాటి ధనుంజయనాయుడు తెలిపారు .ఇంకా కూతమి ప్రభుత్వం చెప్పిన విధంగా అన్ని పథకాలు ఒక్కక్కటిగా అమలు పరుస్తున్నది. అమరావతి రాజధానికి



నిధులు, సాగునీటి ప్రాజెక్టులు లకు కేంద్రం నుండి నిధులు, నెల నెల ఒకటో తారీఖున 4 వేలు పెన్షన్ , వికలాంగులకు 6 వేలు పెన్షన్ , ల్యాండ్ టిటిలింగ్ ఆక్ట్ రద్దు చేశారు, ఇంటింటీకి ఉచిత గాస్ , స్కాలర్షిప్ గత ప్రభుత్వ బకాయిల చెల్లిపులు, అన్న కాంటీన్ , రోడ్ల నిర్మాణాలు , అమరావతి లో కేంద్ర ప్రభుత్వం సంస్థలు ఇలా ముఖ్యమంత్రి చెప్పిన దానికంటే ఎక్కువ చేసి చూపే ముఖ్యమంత్రి అని చిగురుపాటి ధీమా వ్యక్తం చేశారు పార్టీ పరంగా ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆద్వర్యం లో పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటూ ,పార్టీ సంక్షేమం మెరుగ్గా లోకేష్ ఆధ్వర్యంలో నడుస్తున్నదని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

# బదిలీపై వెళుతున్న సిఐ కి చిరు సన్మానం



**మిర్యాలగూడ టౌన్13 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం టూ టౌన్ సిఐ పి.నాగార్జున బదిలీపై వెళుతున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వ కంగా కలిసి టూటౌన్ పరిధిలో వారు చేసిన సేవలను కొనియడారు.ప్రకాష్ నగర్ ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్,సూర్యవెలుగు పేపర్ నియోజకవర్గ ఇంచార్జ్ శివక్రిష్ణ,శాలువాతో సత్కరించి చిరు బహుమానాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టూటౌన్ ఎస్ఐ రాంబాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

# జన్మదిన వేడుకలు

**సి. బెళగల్ మార్చి 13 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక ఎన్టీఆర్ పార్కు ప్రాంగణంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జన్మదిన వేడుకలను బాలాజీ వెంకటేష్ ఆధ్వర్యంలో



ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలలో కేకును కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. బాలాజీ వెంకటేష్ మాట్లాడుతూ కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకొని కోడుమూరు ప్రజలకు మంచి పనులు చేస్తూ మంచి నాయకుడిగా గుర్తింపు పొంది ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ జన్మ దిన వేడుకలలో సి.బెళగల్ ఎంపిటిసి ఈడిగ ఈరన్న గౌడ్, మాజీ ఎంపిటిసి ధనుంజయ, భీమన్న, గౌస్, గొల్లల దొడ్డి దూద్ వలి, చికెన్ ఈరన్న, చైర్మన్ గోవిందు, మీసేవ రామకృష్ణ, బుడ్డన్న తదితర టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు కలిసి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**చింతలపూడి మార్చి 13 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ప్రగడవరం గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుసుంది కార్యక్రమము చింతలపూడి ఏ డి ఏ బి.నాగ



కుమార్, చింతలపూడి మండల వ్యవసాయ అధికారి కే మీనా కుమారి, ప్రగడవరం ఆర్ఎస్కే ఇన్చార్జి మరియు ఎంపీ ఈవో, రైతులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 11050, మంది రైతులు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకున్నారని, ఇంకనూ 2500 మంది రైతులు చేయించుకొనవలసి ఉన్నదని, కావున రైతులందరూ త్వరతగతిన నమోదు చేయించుకొవాలని లేనిపక్షంలో ప్రభుత్వ పథకాలకి అర్హులు కాలేరని, రైతులు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని అన్నారు. మరియు వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేశారు.

# ఎంపీడీఓకు పంచాయతీ కార్యదర్శుల వినతి

**జగ్గయ్యపేట మార్చి13 సూర్య న్యూస్** మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని,దీనిని తగ్గించాలని కోరుతూ ఎంపీడీవో నితిన్ కు గురువారం




వినతి పత్రం సమర్పించారు.వివిధ రకాల సచివాలయ సర్వేలు, పంచాయతీకి సంబంధించిన అనేక పనుల కారణంగా తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పని ఒత్తిడిని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కార్యదర్శులు కోరారు.జగ్గయ్యపేట మండలంలోని పంచాయతీ కార్యదర్శులంతా ఈ వినతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాసేవలో పంతగానే నరసింహ ప్రసాద్

# నిరుద్యోగ యువతకు అండగా జాబ్ మేళా కార్యక్రమం

**రైల్వే కోడూరు మార్చి 13 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు నరసింహ ప్రసాద్ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి అశేష స్పందన లభించింది వందలాదిగా టెన్త్ ఇంటర్ డిగ్రీ బి ఫార్మసీ డి ఫార్మసీ నిరుద్యోగ యువత విచ్చేసి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో కొనసాగుతానని పదవులన్నవి తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల్లో ఉంటాయని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీలో తగిన సమయంలో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం గుర్తిస్తుందని స్పష్టం చేశారు రైల్వే కోడూరు ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు ఇప్పుడు సిద్ధంగానే ఉన్నానని పంతగాని అన్నారు మహర్షి అభ్యుదయ సేవా సంస్థ ఎంఏఎస్ఎస్ వారి సహకారంతో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని నిరుద్యోగ యువత పంతగాని ఇచ్చిన పిలుపు మేరకు ఆసక్తిగా పాల్గొని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు రావాలని



ఆకాంక్షిస్తున్నట్లు పంతగాని నరసింహా ప్రసాద్ తెలిపారు ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్నో ప్రభుత్వం రంగ సంస్థలు ఉన్నప్పటికీ చదువుకున్న యువకులందరికి నిరుద్యోగం పెనుభూతంల మారిందని సాధారణ మధ్యతరగతి కుటుంబాలలో తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించినప్పటికీ ఉద్యోగం చేయాల్సిన సమయంలో యువతకు ఉద్యోగాల కొరత ఏర్పడి వెనుకబడి ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం సాధారణ మధ్యతరగతి కుటుంబాలలోని నిరుద్యోగ సాధక బాధలను తెలుసుకొని జాబ్ మేళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు కుటుంబంలో యువతకు ఉద్యోగం లభిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఆంధ్రప్రదేశ్ ఖనిజాబివృద్ధి సంస్థ సమస్త ద్వారా ఎక్కువ శాతం స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు మూతబడ్డ అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ తెరిపించి వేల మందికి ఉపాధి కల్పించే తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నరసింహా ప్రసాద్ స్పష్టం చేశారు అనంతరం ఎంపీడీవో నాగార్జున మాట్లాడుతూ నిరుద్యోగ యువత భవిష్యత్తుకి పంతగాని నరసింహ ప్రసాద్ మహర్షి అంత్యోదయ సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమం అనేకమందికి స్ఫూర్తిదాయకం అన్నారు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిసిఆర్ సేవా సమితి నాయకులు నవీన్, సుమన్, బొక్క సం, సునీల్, చామకూరి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జెపి బ్రదర్స్ పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# మజ్జిగ పంపిణీ

**రాయదుర్గం మర్చి 13 సూర్య న్యూస్** స్థానిక కే టి ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో సూక్ష్మజీవ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో సూక్ష్మజీవ శాస్త్ర విద్యార్థులు.కిన్వన ప్రక్రియ ద్వారా తయారైన మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది. మజ్జిగ వలన మన జీర్ణ క్రియ మెరుగుపడుతుందని ఎముకులకు క్యాల్షియం అందుతుందని అదే విధంగా మండే వేసవి సమయంలో మజ్జిగ సేవించడం వలన దాహార్తి తీరుతుందని అందరూ మజ్జిగను ఈ వేసవి కాలంలో సేవించాలని సూక్ష్మజీవ శాస్త్ర అధ్యాపకులు కిరణ్ మరియు గోవర్ధన్ తెలిపారు. సూక్ష్మ శాస్త్ర విద్యార్థి,విద్యార్థినులు కళాశాల విద్యార్థులందరికీ మజ్జిగని అందజేసి మజ్జిగ తాగడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రఘురామమూర్తి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎస్ శ్రీనివాసులు మరియు అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ రఘురామమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమము రోజు జరిగేలా చర్యలు తీసుకోవాలనిఈ మండు వేసవిలో మజ్జిగ విద్యార్థుల యొక్క దాహార్తిని తీర్చగలుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రఘురామమూర్తి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎస్ శ్రీనివాసులు మరియు అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రఘురామమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమము రోజూ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూక్ష్మశాస్త్ర విభాగంను కోరారు.




## ఆదివాసి గ్రామంలో పర్యటించిన బిగ్ ఫేమస్ ఆర్టిస్టులు

**మణుగూరు మార్చి 13 సూర్య న్యూస్:** మండలపరిధిలోని తిర్లాపురం గ్రామపంచాయితీలో గల ఆదివాసి గ్రామంలో బిగ్ ఫేమస్ ఆర్టిస్టులు గీత రాయల్ శ్రీ సత్య పవిత్ర యాంకర్ అనిల్ జిలా గురువారం పర్యటించారు. మన గ్రోమోర్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు ఆటపాటలతో గ్రామస్తులను వారి అల్లరించారు. గెలుచుకున్న నగదును ఊరి అభివృద్ధి కోసం కేటాయిస్తున్నట్లు వారి తెలిపారు. ఆ గ్రామంలో సోలార్ ద్వారా మంచినీరు ఏర్పాటు చేసేందు కు ఈ బృహత్తర కార్యక్రమాన్ని మన గ్రోమోర్ నిర్వాహకులు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని చాయ్ బిస్కెట్ ఛానల్లో ప్రసారం జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ రిటైల్ హెడ్ బాబు, చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్ నల్లూరి, డిజిటల్ మార్కెటింగ్ హెడ్ రంజిత్ కుమార్, టిఆర్ఎస్ నాయకు లు పొనుగొటి భద్రయ్య, మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్, మాజీ సర్పంచ్ మొగల్ పల్లి నరసింహారావు, మహర్షి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్,
## కేయుడిఎ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి


**రైల్వేకోడూరు మార్చి 13 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలంలోని చిన్నంపల్లి పంచాయతీ సచివాలయాన్ని, ముక్కా వారి పల్లె ఆర్ బి కే కేంద్రాన్ని రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్కా రూపనంద రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ముక్కా మాట్లాడుతూ రైల్వే కోడూరులో ప్రాంతం అభివృద్ధిలో వెనకబడి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతానని ముక్కా రూపానంద రెడ్డి అన్నారు కార్యక్రమాలలో జడ్పిటిసి లక్ష్మీ నరసయ్య, మాజీ ఎంపీపీ తుమ్మెద తిరుపాలు, చిన్నంపల్లి సర్పంచ్ సమ్మెట ధనమ్మ, ముక్క వారి పల్లి సర్పంచ్ రవి చంద్రారెడ్డి , సమ్మెట ధనమ్మ, సుబ్బరాజు,మధుసూదన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గంగరాజు వెంకటేశ్వరరాజు ,వాసుదేవ రెడ్డి, అధికారులు తాసిల్దార్ శ్రీధర్ రావు, మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి,పి ఆర్ డిఈ బాల నరసింహులు, ఎస్సై మహేష్, ఏవో మల్లిక, రామకృష్ణ, సదా ,వేణు ,ఎర్ర బాబు శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,గజపతిరాజు ,గూడూరు సుబ్రహ్మణ్యం రాజు, తెలుగుదేశం సీనియర్ నాయకులు బ్రహ్మయ్య నాయుడు ,వెటర్నరీ డాక్టర్ సురేష్, లక్ష్మీదేవి, పిడుగు ఈశ్వరయ్య, ఏనుగుల జగన్, పంచాయతీ సెక్రటరీలు శివప్రసాద్, తేజ, పిడుగు ఈశ్వరమ్మ ,వడ్డీ వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, టేన్ ఈశ్వరయ్య, అనంత రాజంపేట భరత్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## చాయ్ మస్తీ కేఫ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్


**నంద్యాల మార్చి 13 సూర్య న్యూస్ :** స్థానిక 18 వార్డు ఎన్జీవోఎస్ కాలనీలో బ్యాంక్ కోచింగ్ వెళ్లేదారిలో నూతనంగా రాచమల్ల సుస్మిల్ కుమార్ యాలూరు రవీంద్ర ఏర్పాటుచేసిన చాయ్ మస్తీ కేఫ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చాయ్ మస్తీ కేఫ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ నాణ్యమైన తక్కువ ధరలతో టీ తో పాటు స్నాక్స్ కూడా అందిస్తున్నారని తెలిపారు అలాగే వీరు అంచలంచలుగా ఎదుగుతూ మరిన్ని షాప్స్ ఓపెన్ చేసి మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు అలాగే నిర్వహకులుకు శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాచమల్ల మహేష్, పత్తి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు రాంపల్లి రాంరెడ్డి, బ్యాంకు విశ్రాంతి అధికారులు రామకృష్ణ, నాగన్న ,దస్తగిరి, పుల్లయ్య, విశ్రాంత వెటర్నరీ డైరెక్టర్ రమణయ్య, డివిఎస్ఆర్ కృష్ణారెడ్డి ,గోపాల్ రెడ్డి ,గుద్దేటి వెంకటేశ్వర్లు 20 వార్డు టిడిపి ఇన్చార్జి సుంకన్న, చందు చలపతి ,18 వ వార్డు టిడిపి ఇన్చార్జి తోటరామయ్య, తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బోన్ క్యాన్సర్ విద్యార్థికి చేయూత

### హెల్పింగ్ హ్యాండ్స్, అధ్యాపకుల ద్వారా నగదు

**వేంపల్లె మార్చి 13సూర్య న్యూస్:** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్-2 సిఎస్సి చదువుతున్న విద్యార్థి ఎస్.సురేంద్రకీ, క్యాంపస్ లోని హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్, అధ్యాపకులు చేయూత అందజేశారు. విద్యార్థి బ్లడ్, బోన్ క్యాన్సర్ తో వేలూరు సిఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోరుమామిళ్లకు చెందిన ఈ విద్యార్థి తండ్రి నిరుపేద రైతు కావడంతో తండ్రి తన కుమారుడిని కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై ఆర్కేవ్యాలీ అధ్యాపకులు, విద్యార్థులు స్పందించి రూ.5,02,226, మిగతా ఆర్జియూకేటీ క్యాంపస్ల నుంచి రూ. లక్ష లను సేకరించారు. ఈ నగదు మొత్తాన్ని ఆర్కేవ్యాలీ క్యాంపస్ ఏఓ రవికుమార్ చేతుల మీదుగా విద్యార్థి తండ్రి సౌలు రాజుకీ అందజేశారు. అలాగే దాతలు స్పందించి ఆ విద్యార్థికీ సహాయం అందించాలని ఏఓ విజ్ఞప్తి చేశారు. సహాయం చేసేందుకు 8688283876 నెంబర్ కీ సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆలూరు సిఐ గా బాధ్యతలు చేపట్టిన రవిశంకర్ రెడ్డి

**ఆలూరు (రూరల్) మార్చి 13 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ సీఐగా గురువారం సాయంత్రం అన్నమయ్య జిల్లా నుండి బదిలీపై వచ్చిన సిఐ రవిశంకర్ రెడ్డి బాధితులు చేపట్టారు. ఈయన స్థానంలో ఆలూరు సిఐ గా పనిచేసిన వెంకటాచలపతి అన్నమయ్య జిల్లా రాయచోటికి బదిలీ చేస్తూ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేయడంతో, సిఐ వెంకటాచలపతి స్థానానికి అన్నమయ్య జిల్లాలో ఉమెన్స్ పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేస్తున్న రవిశంకర్ రెడ్డి ని ఆలూరు నియోజకవర్గం నియమించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విగాథం కలగకుండా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పోలీసుల గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తానని అన్నారు. అలాగే నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు తమవంతుగా కృషి చేస్తానన్నారు.



## కిడ్నీల ఆరోగ్యం పై అవగాహన

**జగ్గయ్యపేట మార్చి13 సూర్య న్యూస్** ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న "అపోలో డయాలసిస్ క్లినిక్" సిబ్బంది గురువారం తొర్రగుటపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ముందస్తు పరీక్షలు కీలకం అన్నారు.ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్ మూత్రపిండాల ఆరోగ్యం మరియు ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెల్త్ క్యాంపులు, ఆరోగ్య చర్చలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు.యూరియా,క్రియాటినిన్ పరీక్షలు మూత్ర పిండాల పనితీరును అంచనా వేయడంలో ఎంతో ఉపయోగకరమని వైద్యులు సూచించారు. సకాలంలో మూత్రపిండాల సమస్యలను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యం అని వివరించారు..డయాలసిస్ క్లినిక్ మేనేజర్ మానాపురం సత్యనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మ,ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, సీతా మహాలక్ష్మి, దుర్గా, ఝాన్సీ లక్ష్మి అపోలో డయాలసిస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## నెరణికి గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ

**హొళగుంద మార్చి 13 సూర్య న్యూస్:** మండలంలోని నెరణికి గ్రామంలో స్థానిక దానప్ప ఇంటి నుంచి గోవిందప్ప ఇంటి వరకు సిసి రోడ్డు వేయటం కోసం గురువారం భూమి పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, జడ్పీ వైస్ చైర్మన్ బావ శేషప్ప, యువ నాయకుడు దర్గన్నలు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బొజ్జమ్మ నిధులతో ఐదు లక్షల రూపాయలు వెచ్చించి ఈ సీసీ రోడ్డులో నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వర్షం వస్తే ఇంటిముందు చిత్తడి చిత్తడిగా బురదమయంగా ఉండటంతో అనేకమంది ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారిని ఈ రోడ్డు పూర్తయితే వారికి ఉపశమనం కలిగించిన వారవుతారని, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సోమప్ప, సవరప్ప, బొజ్జప్ప, తదితరులు పాల్గొన్నారు.



### ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం...
## జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

**ఆలూరు మర్చి 13 సూర్య న్యూస్ :** స్థానిక మంగళ ఆంజనేయ స్వామి ఆలయం అవరణము నందు ఆంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంఘం కమిటీ సభ్యులు రమేష్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్షు కార్యదర్శి ముక్క న్న గురుశేకర్ మాట్లా డుతూ రజకులకు రక్షణ చట్టం తీసుకురావాలని, రజక వృత్తిదారుల సం ఘం జిల్లా 6 వ మహా సభలను జయప్రదం చేయాలని కోరారు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తయిన నేటికీ కూడా రజకుల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని. ప్రభుత్వాలు మారుతున్న రజకుల సమస్యలను ప్రభుత్వలు పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని నేటికీ కూడా రజకుల పైన దాడులు సాంఘిక బహిష్కరణలు అత్యాచారాలు కులం పేరుతో దూషణలు వేధింపులు జరుగుతున్నాయి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రజక వృత్తిదారులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న కోడుమూరులో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు మండలంలో ఉండే రజక వృత్తిదారులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు చిగిలి ఈరన్న నాగరాజు, హాలహర్వి ఈశ్వర్ ఆలూరు సిద్ధప్ప, తుంబలం అంజి సుధాకర్,సోమశేకర్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

### భూ సేకరణ అధికారికి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ శ్రేణులు

**మణుగూరు మార్చి 13 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ ప్రత్యేక అధికారిణి సుమకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మణుగూరు సొసైటీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. గురువారం పట్టణంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా పిసా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభలో భూ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజి, ఆర్అండ్ఆర్, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తిర్లాపురం, రామానుజవరం రెవెన్యూ గ్రామాల భూభాగంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ విస్తరణ చేయడం వలన గిరిజనులు, గిరిజనేతర రైతుల జీవనాధారమైన భూములను కోల్పోతున్నారని తెలిపారు. ఈ భూముల్లో రెండు పంటలు పండే వ్యవసాయ భూములు అధికంగా ఉండడంతో రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఓసి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్నటువంటి గిరిజన గిరిజనేతర రైతులందరికి తగిన ఉపాధి అవకాశాలు, మెరుగైన ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, పదం శ్రీనివాస్, జావిద్ పాషా, జక్కం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




### డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం...
# ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎ

**కర్నూలు మార్చి 13సూర్య న్యూస్ :** నగరంలో ఓపెన్ అంబేద్కర్ సెంటర్ ముందు ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానంతరం ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సార్వత్రిక విశ్వ విద్యాలయం మన ఆంధ్రప్రదేశ్ నందు 1982 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గారు అయిన శ్రీ నందమూరి తారక రామారావు గారు మన ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పేరుతో ఏర్పాటు చేశారు. తర్వాత 1992 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గా పేరు మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, 2014 వరకు దిన దిన ప్రవర్ధ మానంగా విరాజిల్లుతూ వచ్చింది. విభజిత ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలకు సంబంధించి ఏటా సుమారు 35వేల మంది డిగ్రీ, పీజీ లో చేరుతున్నారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లో యూనివర్సిటీ ఉనికిపై నీలి నీడలు సోకుతూ వచ్చాయి. క్రమంగా పరాయి రాష్ట్రం యూనివర్సిటీ అనే భావంతో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడానికి వెనకడుగు వేస్తూ వస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ విభజన అయిన తర్వాత హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధికారులు ఆంధ్రప్రదేశ్లోని అధ్యయన కేంద్రాల్లో పని చేసే సిబ్బంది జీతాలు 2015 జూన్ నెల నుంచి నిలిపి వేయడం బాధాకరమన్నారు. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న విశ్వవిద్యాలయం నిజానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన సిబ్బంది విద్యార్థుల విషయంలో సవతి తల్లి ప్రేమను చెప్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని మధ్యాహ్నం కేంద్రాల్లో విద్యార్థులకు అడ్మిషన్లు నిలిపివేశారు. పత్రికల్లో వచ్చిన వార్తలు విద్యార్థులు ఉద్యోగుల లేఖలు ఆధారంగా హైకోర్టు తనకు తానగా ప్రజా ప్రయోజన వైజ్యం గా నమోదు చేసుకుని జీతాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి తీసుకొని చెల్లించాలని విద్యార్థులకు సేవలు కొనసాగించాలని మద్యంత ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ చెల్లించి మొత్తం నుంచి పర్మినెంట్ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు గౌరవ వేతనాలు యూనివర్సిటీ నుండి వచ్చాయి. 2017 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన సీఎఫ్ఎంఎస్ విధానం వల్ల పార్ట్ టైమ్ ఉద్యోగుల జీతాలు నిలిచిపోయాయి, అప్పటినుండి 15 నుంచి 16 నెల వరకు ప్రభుత్వం నుండి జీతాలు బకాయి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి.పదోషి జిల్లా ఉన్న ఉన్నత విద్యా మందిని తెలుగు అకాడమీ ఇంటర్మీడియట్ బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు అంటే అనేక సంస్థల విభజనతో సంబంధం లేకుండా ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయి 10 సంవత్సరాలు పూర్తయిన ఇప్పుడు వరకు ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ ఓపెన్ ఏర్పాటు చేయలేకపోయారు. 2024 జూన్ 2 వ తారీకు నకు 10 సంవత్సరాలు పూర్తయినది . ఈ యొక్క కారణంతో ప్రస్తుతం 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ లోని 76 కేంద్రాలలో అడ్మిషన్లను నిలిపివేశారు. ఈ చర్యతో ఆంధ్రప్రదేశ్లోని విద్యార్థులు మరియు సిబ్బంది తీవ్ర ఆందోళన చెందుతున్నారు.లక్షల మంది పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రం ఏర్పాటు చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థి విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలకు శ్రీకారం చూస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో %ూఞూ% కర్నూలు జిల్లా కార్యదర్శి నాగార్జున, కర్నూల్ నగర అధ్యక్ష కార్యదర్శులు పెద్దయ్య, పవన్, నాయకులు రాజు, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



### ప్రముఖ పారిశ్రామికవేత్త నారాయణం మురళి రు.1,20,000 విలువగల సీసీ కెమెరాలు కాకినాడ జిల్లా

# పోలీస్ శాఖకు బహూకరణ

**కృతజ్ఞతలు తెలిపిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**

**కాకినాడ బ్యూరో మార్చి13 సూర్య న్యూస్ :** సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్యారావు పేటకు చెందిన ఎన్ సి ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్



నారాయణం మురళి రూ.1,20,000/- విలువగల సీసీ కెమెరాలు మరియు ఇతర సాంకేతిక పరికరములను ఎస్ డి పి ఓ కాకినాడ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, సర్పవరం సి ఐ బి. పెద్దిరాజు వారి సమక్షంలో జిల్లా ఎస్పీ వారికి బహుకరించారు.వీటిలో సీసీ కెమెరాలు-12, ఆప్టికల్ ఫైబర్ కేబుల్-2000 మీటర్ల నెట్వర్క్ స్విచ్స్-3,16 ఛానల్ నెట్వర్క్ వీడియో రికార్డర్ ( ఎన్.వి.ఆర్ )-1,4 టిబి హార్డ్ డిస్క్-1 కలిగి ఉన్నాయి. వీటిని బహుకరించినందుకు ఎన్ సి ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణం మురళి ని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఐ సర్పవరం పెద్దిరాజు, ఎన్ సి ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ డి ఎన్. శిషిర్, హెచ్ ఆర్ పి ఎస్ ఎన్ మూర్తి లు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

**ఆత్రేయపురం మార్చి 13 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ




జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్.ఎస్.సి (పదో తరగతి) పరీక్షలకి హాజరయ్యే విద్యార్థులు కేవలం వారి హాల్ టికెట్ ఆధారంగా ఏ విధమైన బస్సు పాస్ లేకపోయినా కూడా పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులలో ఈ నెల 17 వ తేదీ నుండి 31 వ తేదీ వరుకు పదో తరగతి పరీక్షలు ఉన్న రోజులలో ఈ ఉచిత ప్రయాణం చేయవచ్చునని ఆయన తెలిపారు. పరీక్ష జరిగే సమయంలోనే పదవ తరగతి విద్యార్థులు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయువచ్చునని కోనసీమ జిల్లా పరిధిలోని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు కోరారు.

### రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన

# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 13సూర్య న్యూస్ :** సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు.. వ్యవహారిక భాషలో రామాయణం అందరికీ అర్థమయ్యే విధంగా, రామాయణాన్ని చక్కగా వివరించడంలో మొల్ల పాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ రోజుల్లో చదువు అందుబాటులో ఉండడమే చాలా తక్కువని, ఆడవారికైతే ఇంకా తక్కువగా ఉండేదని, అలాంటి కాలం లో సంస్కృతం అభ్యసించి తెలుగు వ్యాకరణాలు అన్ని తెలుసుకొని రామాయణం లాంటి మహా గ్రంధాన్ని తెలుగులోకి రచించగలిగి ప్రజలకు అందించడం అంటే చిన్న విషయం కాదన్నారు. ఇందుకోసం ఎన్నో పోరాటాలు, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొని ఉండొచ్చన్నారు... తెలుగులో రామాయణం లాంటి గొప్ప కావ్యం అందించిన వారి దీక్ష, పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెట్కూరు సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్,వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొని కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు ఘనంగా నివాళులర్పించారు.

## తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లబాంబ జయంతి

**కాకినాడ బ్యూరో మార్చి 13 సూర్య న్యూస్** తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్ర పటానికి నివాళులర్పించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్,



తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో వారి చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి అంజలి ఘటించి నివాళులర్పించిన జిల్లా ఎస్ పి ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏ ఆర్ శ్రీనివాసరావు, ఎస్ డి పి ఓ కాకినాడ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్,ఐపీఎస్ ఎస్ డి పి ఓ పెద్దాపురం శ్రీహరి రాజు, డీఎస్పీ ఎ ఆర్ శ్రీహరి రావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు లక్ష రూపాయలు విరాళం

**ఆత్రేయపురం మార్చి 13 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. రావులపాలెం మండలం




ఊబలంక గ్రామానికి చెందిన మేడపాటి అశ్వినిరెడ్డి, వారి కుటుంబ సభ్యులు 1,01,116 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి సత్కరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు కృతజ్ఞతలు తెలిపారు.

### అక్రమార్కులతో కుమ్మక్కై నిర్మాణాలకు...

# లోపాయి కారిగా సహకరిస్తే సహించేది లేదు

**తాసిల్దార్ తో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు, ప్లంబర్ , సిపిఐ నాయకులు**

**ధర్మవరం మార్చి 13 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం లో నకిలీ ప్లంబర్స్ కు యూనియన్ మాటున భూ దోపిడీకి పాల్పడిన వ్యక్తులను కాపాడుతూ వారి అక్రమ నిర్మాణాలకు లోపాయి కారీగా సహకరిస్తే సహించే ప్రసక్తి ఉండదని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. పట్టణంలోని 650 - 2 సర్వే నంబర్లు ప్లంబర్ యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు కుటుంబ సభ్యుల పేరిట కోట్లాది రూపాయల విలువైన భూములను దోచేసిన సంగతి తెలిసిందే. దీనిపై సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయాన్ని దిబ్బంధం చేయగా సదరు భూమిలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవడంతో పాటు విచారించి అర్హులైన పేదలకు అందేలా చూస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. తాసిల్దార్ హామీలు సైతం ఖాతరు చేస్తూ యూనియన్ నాయకులు నిర్మాణాలు కొనసాగిస్తుండడంపై సిపిఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తాసిల్దార్ని కలిసి జరుగుతున్న తీరు పట్ల



అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు చెప్పిన నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటే మీ మధ్య లోపాయి కారి ఒప్పందం కుదిరినట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఆక్రమించిన ప్లాట్లు ఇంటి నిర్మాణాలు ఆపకపోతే శుక్రవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్భంధం చేయాల్సి వస్తుందని వారు తాసిల్దారును హెచ్చరించారు. ఇక్కడ జరుగుతున్న తథంగం చూస్తుంటే అక్రమార్కులకు అండదండ లభించడం వెనక భారీ ఎత్తున ముడుపులు మారాయని వారు ఆరోపించారు. అక్రమార్కులను గుర్తించి వారి పైన కేసులు పెట్టేవరకు వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని వారు పేర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి, సహాయ కార్యదర్శి రమణ చేనేత కార్మిక సంఘం జిల్ల అధ్యక్షులు లక్ష్మీనారాయణ వెంకటస్వామి, ప్లంబర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లక్ష్మీనారాయణ, అఖిలభారత యువజన సమైక్య సకల రాజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మొల్ల జయంతి వేడుకలు

**ధర్మవరం మార్చి 13 సూర్య న్యూస్** పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లాలో ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలను కుమ్మర కులస్తుల అధ్యక్షులు రాఘవేంద్ర ప్రజాపతి ఆధ్వర్యంలో





ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ధర్మవరం నియోజకవర్గ ఎన్ డి ఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, కుమ్మర కుల బాంధవులు తదితరులు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరంలో కుల బాంధవుల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, గొప్ప తెలుగు కవయిత్రి, సాధువు మొల్లమాంబాను గౌరవించడం జరుగుతోందని తెలిపారు. వారు కవయిత్రి గానే కాకుండా పురుషుల ఆధిపత్యములో ఉన్న కాలంలో అడ్డంకులను ఛేదించిన గొప్ప మహిళ గా కూడా ఒక మార్గదర్శకురాలు అని వారు కొనియాడారు. అంతేకాకుండా ఆమె ప్రజల భాష అయిన తెలుగులో రాయడానికి ఎంచుకొని అత్యంత ప్రసిద్ధి రచన మొల్ల రామాయణం, రాముడి కథను సరళంగా ఆధ్యాత్మిక పద్ధతిలో వివరించే ఒక కళాఖండము అని తెలిపారు. ఆమె రచనలు తరతరాలకు స్ఫూర్తిని ఇస్తూనే ఉన్నాయని, భక్తి, జ్ఞానం, పట్టుదల, ఏ అడ్డంకి నైనా అధిగమించగలరని అవి మనకు బోధిస్తున్నాయని తెలిపారు. ఆమె చేసినట్లుగా విద్య, జ్ఞానాన్ని అందరికీ అందుబాటులో తీసుకురావడానికి మనమందరం కృషి చేయాలని వారు పులుపునిచ్చారు. మొల్ల కుమ్మరి కులంలో పుట్టడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర కుల సంఘం ఉపాధ్యక్షులు మహేశ్ ప్రజాపతి, కార్యదర్శి రంగనాథ్, ప్రచార కార్యదర్శి రాప్తాడు దామోదర, కోశాధికారి కానీండ్ల రాజు, కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి: సబ్ కలెక్టర్

**వేములపల్లి మార్చి 13 సూర్య న్యూస్** ఆమనగల్లు గ్రామంలో బుధవారం శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతరను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాలయ భూములు సర్వే నిర్వహించి మ్యాప్ తయారు చేస్తామన్నారు. జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, వేములపల్లి తాసిల్దార్ పుష్పలత, మాడుగులపల్లి తాసిల్దార్ సురేష్, మిర్యాలగూడ రూరల్ సిఐ ప్రసాద్, ఎస్సై వెంకటేశ్వర్లు, దేవాలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, దేవాలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.



### ప్రతి వ్యక్తి మూత్రపిండాల విషయంలో జాగ్రత్తలు

# తప్పనిసరిగా తీసుకోవాలి

**ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సిములు**

**ధర్మవరం మార్చి 13 సూర్య న్యూస్** ధర్మవరం ప్రతి వ్యక్తి మూత్రపిండాల (కిడ్నీ) విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని చక్కటి ఆరోగ్యం పొందాలని రిటైర్డ్ జిల్లా



అందత్వ నివారణ అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుకుంట రోడ్డులో గల నూతన ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్లో ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా సందర్శించారు. వీరి వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ మాధవి కూడా ఉన్నారు. అనంతరం అక్కడ డయాలసిస్ జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ డయాలసిస్ కేంద్రంలో 22 మంది డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులను వారు ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ బిపి షుగర్ వ్యాధిగ్రస్తులకే మూత్రపిండాల వ్యాధి అధికంగా వస్తుందని, ఈ రోగులకు రక్తనాళాలు దెబ్బ దెబ్బతిని మూత్రపిండాల ద్వారా వడపోత చేసిన తర్వాత శక్తిని తగ్గిస్తాయని తెలిపారు. మలినాలు రక్తములో ఉండటం వలన మూత్రపిండాలు పనిచేయవు అని తెలిపారు. వ్యాధి బాధితులు సక్రమ వైద్య చికిత్స అందుకొని అదుపులో ఉంచుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. ధర్మవరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి డయాలసిస్ కేంద్రాన్ని నియోజకవర్గ ప్రజలకు ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఏర్పాటు చేయడం హర్షనీయమని, ప్రజలు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు కాళ్లు ఒళ్ళు నొప్పులు ఉన్నప్పుడు అధికంగా మాత్రలను వాడరాదని, అలా వాడినప్పుడే కిడ్నీలు దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలిపారు, అంతేకాకుండా సిగరెట్టు త్రాగడం కూడా కిడ్నీ దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలిపారు. మానవ శరీరంలో కిడ్నీ అనేది ఒక ముఖ్యమైన భాగము అని తెలిపారు. మానవ శరీరంలో ఉత్పన్నమైన మలినాలను రక్తము ద్వారా మూత్రపిండములోకి చేరి వడగట్టపడుతుంది తదుపరి బయటికి వేరే రూపంలో పంపబడుతుందని తెలిపారు. తద్వారాన్ని రక్తం శుభ్రపడుతుందని తెలిపారు. కిడ్నీ పని విధానం సరిగా లేకపోతే వివిధ అనారోగ్యాలు వస్తాయి అని తెలిపారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు నీరసము, బలహీనము, శరీరం ఉబ్బడం లాంటివి కిడ్నీ వ్యాధి లక్షణాలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అశోక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

**తాళ్ళపూడి మార్చి 13 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న ప్రక్కిలంక గ్రామంలో నూతనముగా నిర్మించిన అశోక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో 16/03/2025 అనగా




ఆదివారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్యం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అశోక్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా థైరాయిడ్ పరీక్ష (హార్మోన్లకు సంబంధించిన), బి ఎం డి పరీక్ష (ఎముకల సాంద్రత పరీక్ష ), షుగరు , ఎక్సరే, హిమోగ్లోబిన్( రక్త శాతం), న్యూరోపతి పరీక్ష ( కాళ్లు తిమ్మిర్లు , మంటలు), మరియు జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్స్ మొదలగు తదితర సేవలను ఉచితంగా చూడబడునని తెలిపారు ఈ వైద్య శిబిరం నందు 2500/-రూపాయల విలువ చేసే వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించబడునని యాజమాన్యం తెలిపారు .

# జనసేన జయకేతనం రేపే ఆవిర్భావ భారీ సభ

**కాకినాడ బ్యూరో మార్చి13 సూర్య న్యూస్** ఈ నెల 14న శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాకినాడలోని జనసేన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెల్లడించారు. పిఠాపురంలోని చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామన్నారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ



రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెడతామన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని వివరించారు. అనంతరం జయకేతనం పోస్టర్ ఆవిష్కరణ ఉంటుందని కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్యక్షుడు తోట సుధీర్, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), బత్తుల బలరామకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జన సైనికులు, నాయకులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో దివ్యాంగులకు...
# దివ్యమైన అవకాశం

**పదో విద్యార్థులకు పలు మీన హాయింపులు**

**నంద్యాల మార్చి 11సూర్య న్యూస్:** పదో తరగతి పరీక్షలంటే ప్రతి విద్యార్థికి విజయానికి తొలిమెట్టు లాంటిది.దివ్యాంగులకు మరింత ముఖ్యం అన్నిట్లోనూ వాళ్లకు రాయితీలు, రిజర్వేషన్ కల్పిస్తున్నట్లే పదో తరగతి పరీక్షల్లో కూడా దివ్యాంగులకు ప్రత్యేక మినహాయింపు కల్పిస్తుంది. ఆయా సౌకర్యాల నిమిత్తం ప్రభుత్వం జీవో నెంబర్ 86 ను జారీ చేసింది.అర్హులైన విద్యార్థులు వాటిని పొందాలంటే తగిన ధ్రువపత్రాలను సమర్పించాలి. జిల్లాలో ఈ ఏడాది సుమారుగా 25 వేల మంది పరీక్షలు రాస్తుంటే వారిలో మంది దివ్యాంగులు ఉన్నారు. జిల్లాలో మొత్తం 130 సెంటర్లు ఏర్పాటు చేశారు.దివ్యాంగులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వంటి ఏదైనా ఒక భాషకు సంబంధించి పరీక్ష రాయనా అవసరం లేకుండా మీ హాయింపు ఇచ్చారు. అంధులకు ఒక భాష పరీక్ష మినహాయింపు తో పాటు మిగిలిన రెండు భాషల్లో 20 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణులైనట్లు పరిగణిస్తారు. అభ్యసన వైకల్యం ఉంటే ఆంగ్ల పరీక్ష రాయనక్కర్లేదు. మిగిలిన వాటిలో 15 మార్కులు సంపాదిస్తే సరిపోతుంది. చేతులు పనిచేయని వారికి, అందులకు పరీక్షలు రాయడానికి ఒక సహాయకుడుని అనుమతిస్తారు. వినికిడి లోపం ఉంటే రెండు భాషలు రాయనవసరం లేదు. మిగిలిన నాలుగు సబ్జెక్టులలో 20 మార్కుల చొప్పున తెచ్చుకుంటే చాలు. మాట లోపమున్నవారు అన్ని సబ్జెక్టులలోనూ 20 మార్కులు చొప్పున వస్తే ఉత్తీర్ణులు అవుతారు. కుష్టు వ్యాధి బాధితులు, పక్షవాతం, మరు గుజ్జులకు ఒక భాష పరీక్ష మినహాయింపు మిగిలిన భాషలో పది మార్కులు చొప్పున రావాల్సి ఉంటుంది. దివ్యాంగులకు వారి సౌకర్యార్థం కుర్చీలు, వివిధ పరికరాలు , కంటి అద్దాలు, శ్రావణ యంత్రాలు, కృతిమ అవయాలను వెంట తెచ్చుకునేందుకు ముందుగా కోరితే అనుమతిస్తారు. దీని పై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఓ గారిని సంప్రదించగా దివ్యాంగులు వారి ధ్రువపత్రాలు నకలు పరీక్ష కేంద్రాన్ని తీసుకువెళ్లాలని సూచించారు చాలావరకు హాల్ టికెట్ల పైన ఆయా వివరాలు ఉంటాయని తెలిపారు.

## ఏపీ ఫైబర్నేట్ ప్రసారాలలో
## అంతరాయాలు రాకుండా చూడాలి

**హిందూపురం మార్చి 13 సూర్య న్యూస్:** ప్రతి రోజు గంటల పాటు ప్రసారాలు నిలిచి పోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరిన హిందూపురం పరిసర ప్రాంతాల ఏపీ




ఫైబర్ నెట్ కేబుల్ టీవీ ఆపరేటర్స్. ప్రతి రోజు గంటల కొద్దీ సిగ్నల్స్ ఆగి పోతుండడం వలన కష్టమర్లు మా తప్పు లేకున్నా మమ్మల్ని వివిధ రకాలుగా నిందిస్తున్నారని వాపోయారు. ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తక్కువ ధరకు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ప్రసారాల్లో జరిగే అంతరాయాలు తూట్లు పొడుస్తున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని, 2020 వరకు నడుస్తున్న విధంగా విద్యుత్ శాఖ వారి ఓపి జి డబ్ల్యు ద్వారా ప్రసారాలు తిరిగి ప్రారంభం అవడానికిచర్యలు తీసుకుని నిరంతరాయ సేవలు అందించాలని కోరారు. చెడి పోయిన ఏపీ ఫైబర్నెట్ బాక్సులు రిపేరు చేయడానికి ప్రతి జిల్లా కేంద్రం లో సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 2016 లో ఏపీ ఫైబర్నెట్ ప్రారంభం చేసినపుడు బాక్సులను ఈఎంఐ విధానంలో ఇచ్చారు.కానీ 2019 లో దానిని రెంటల్ సిస్టం కు మార్చారు., దానిని తిరిగి ఈఎంఐ మార్చాలి. చెడిపోయిన బాక్సులు, రీఛార్జ్ చేసుకొని బాక్సులకు నెల,నెల 59 రూపాయలు ఛార్జ్ చేస్తున్న దాన్ని తీసివేసి అదనపు భారాన్ని తగ్గించాలి. ఈ కార్యక్రమంలో హెచ్పీపి ,ఏపీ ఫైబర్ నెట్ టీవీ ఆపరేటర్స్ ప్రెసిడెంట్ టి, ఎన్ వెంకటేశులు ఖలీల్ ,శంకర్ లాల్ ,గోపాల్,అశోక్,మోహన్,టెక్నీషియన్ శివ, మోతుకపల్లి శంకరప్ప,మహేష్ ,ఇర్ఫాన్ ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సంస్కృతి, సాంప్రదాయాలు
## అలవడుతాయి

**:మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్**

**హిందూపురం మార్చి 13 సూర్య న్యూస్ :** స్థానిక పురపాలక సంఘం పరిధి లోని 23వ వార్డు నందు ఉన్న పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మునిసిపల్ ఓరియంటల్ హైస్కూల్ లో



సరస్వతి పూజ , పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమం గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెన్నోబలం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ ప్రత్యేక అతిథి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లలను ఉద్దేశించి చక్కటి మార్గదర్శనం చేసి, పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అయాజ్, పాఠశాల కమిటీ ఛైర్మన్ షేక్ మాలిన, వైస్ చైర్మన్ మురళీధర్, అసిస్టెంట్ హెచ్.ఎమ్. రామిరెడ్డి, భోధన, బోధనేతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీలో డెవలప్మెంట్ 2025-26సర్పంచులు మరియు
## ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం

**దేవరపల్లి మార్చి 13సూర్య న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారి యొక్క



గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ 2025 -26 వ ప్రణాళిక సంవత్సరానికి సంబంధించి సర్పంచులకు మరియు ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించుట జరిగినది.ఈ కార్యక్రమము మండల పరిషత్ అధ్యక్షులు కెవికె దుర్గారావు అధ్యక్షతన నిర్వహించుట జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి మరియు వాటికి సంబంధించిన వివిధ ప్రణాళికలు వాటిని అమలుపరచు విధానాలు మరియు గ్రామాల యొక్క అత్యున్నత స్థాయి అభివృద్ధి కి ఎటువంటి ప్రణాళికలు రూపొందించాలో ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కె వి కె దుర్గారావు వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు మరియు ఈవోపిఆర్ అండ్ ఆర్ డి రాజారావు మరియు మండల పరిషత్ సూపరిండెంట్ శ్రీమతి జి. శాంతి మరియు దేవరపల్లి మండలములోని అందరూ సర్పంచులు మరియు ఎంపీటీసీలు సిబ్బంది పాల్గొని యున్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే మానవాళి ఆరోగ్యానికి రక్ష

**ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి...భూమి సారవంతంగా ఉండే చర్యలు చేపట్టాలి...జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

**కర్నూలు మార్చి 13 సూర్య న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని , ప్రకృతి వ్యవసాయమే మన ఆరోగ్యానికి రక్ష అని జిల్లాస్థాయి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ పంటలు2025-26 సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య తెలియజేశారు.గురువారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల తో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025-26 రైతు సాధికార సంస్థ- ప్రకృతి వ్యవసాయం పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఇపుడు వ్యవసాయం ఖరీదైన క్రిమిసంహారక మందులు మరియు ఎరువులతో జరుగుతున్నది అని దీనివల్ల ఆ విష ప్రభావం ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలు మరియు ఆహార దినుసులలో కి ప్రవేశిస్తున్నది. ఆ విధమైన ఆహారాన్ని మనము తీసుకోవడము వలన మన ఆరోగ్యం వివిధ అనారోగ్యాల వలన చెడిపోతున్నది. అలాగే నేల కూడా విషతుల్యమై పంటలు సరిగా పండని నిస్సారమైన భూములుగా మారిపోతున్నాయి. దీన్ని నివారించడానికి మనము ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. కావున అన్ని వ్యవసాయ శాఖలకు చెందిన సిబ్బంది గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి వారికి కావలసిన విషయపరిజ్ఞానాన్ని అందజేసి వారు తక్కువ ఖర్చుతో జీవామృతాలు మరియు మంచి విత్తనాలతో పంటలు పండించే విధానాన్ని రైతులకు అందజేయవలసిందిగా కోరారు. జిల్లా లో ఎంత మంది రైతులు ఉన్నారు , ఎంతమంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు అన్న వివరాలు సేకరించుకొని ప్రకృతి వ్యవసాయం చేయడానికి అందరిని ప్రేరేపించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రకృతి వ్యవసాయం చేసే చర్యలు ముఖ్యంగా వివరించి ప్రోత్సహించవలసిందిగా కోరారు.అంతకుముందు





జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి మాట్లాడుతూ... 2016లో రైతు సాధికారత సంస్థను ప్రారంభించారు. అప్పటినుండి రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేయటం, నీటిని పొదుపుగా వాడటం, విత్తనం నాటిన నుండి తిరిగి విత్తనం ఉత్పత్తి వచ్చేంతవరకు తీసుకోవలసిన చర్యలు, సూచనలు ప్రకృతి వ్యవసాయంలో ప్రదర్శిస్తూ విశదీకృతమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారని, అది కొనసాగిస్తూ ఇప్పుడు ఆ సంఖ్యను గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని కోరారు.ఈ సమావేశాన్ని పురస్కరించుకొని డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఇప్పుడు ప్రచారం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో గణనీయంగా ప్రకృతి వ్యవసాయదారుల సంఖ్యను పెంచుకోవడం చాలా అవసరం అని తెలియజేశారు. గతంలో అధిక ఉత్పత్తుల కొరకు కెమికల్స్ వాడి నేలను నిస్సారవంతం చేశామని ఇప్పుడు సరిదిద్దుకోవలసిన అవసరం ఏర్పడిందని అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ స్థాయిలో చేసే అతి తక్కువ పెట్టుబడులతో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో 1,15,000 మంది మహిళా సంఘం సభ్యుల వారిని పెరటి తోటలు (కిచెన్ గార్డెన్స్ )వైపు ఆకర్షించే లక్ష్యాన్ని చేరుకోవాలని అందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడకనపల్లె కు చెందిన జుబేదా బేగం ప్రకృతి వ్యవసాయం(పాల ఉత్పత్తులు )మరియు ఉల్లిపాయల ప్రాసెసింగ్ ద్వారా నెలకు దాదాపు 50 వేల రూపాయలు , గూడూరు కు చెందిన బత్తిన లక్ష్మి దాదాపు 40 వేల రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలిపారు .బత్తిన లక్ష్మి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ప్రకృతి వ్యవసాయం చేస్తున్నందుకు మార్కాపురం సభలో సన్మానించారు. చాకలి పుల్లయ్య నేషనల్ వైడ్ అవార్డు సాధించారు. మల్లికార్జున న్యాచురల్ ఫార్మింగ్ మార్కెటింగ్ వలన బెంగుళూరు మిల్లెట్ %c% ఆర్గానిక్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ సమావేశానికి హాజరయ్యారు. వీరిని జిల్లా జాయింట్ కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశానికి ఏపీఎంఐపి పిడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ అధికారి రామాంజ నేయులు, డిడి ఫిషరీస్ శ్యామల, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య, డిఎల్ఎంపి, అగ్రికల్చర్ ఆఫీసర్లు, డీఆర్డిఏ ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం



**రాయదుర్గం మార్చి 13 సూర్య న్యూస్** హెూలీ, రంజాన్ సందర్భం గా గురువారం ముస్లిం మత పెద్దలతో సీఐ జయానాయక్ శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా సీఐ మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి అలాగే రాత్రి పూట అనవసరంగా బైట తిరగవద్దని తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు, హెూలీ, రంజాన్ పండుగలను మతసామరస్యంగా జరుపుకోవాలని కోరారు.

### అనుమతి లేకుండా పాఠశాలకు వెళ్లని
## ఉపాధ్యాయుడిపై మెమోలు జారి

**హెూలగుంద మార్చి 13 సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుడు బి శివ శంకర్ రెడ్డి గత 2024 జూలై 5వ తేదీ నుండి ఉన్నతాధికారుల అనుమతి





లేకుండా విధులకు గైర్హాజరయ్యారని ఆయనపై శాఖా పరమైన చర్యల నిమిత్తం ఆయనకు మెమోలు జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు 1,2 లు సత్యనారాయణ, జగన్నాథులు గురువారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెబ్బూరు మండల ప్రాథమిక పాఠశాలలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి శివశంకర్ రెడ్డి అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గత సంవత్సరం నుండి ఇప్పటిదాకా పాఠశాలకు హాజరు కాకపోవటంతో ఆయనపై జిల్లా విద్యాశాఖ అధికారి వివరణ మేరకు షోకాస్ నోటీసులు, మరియు మిమ్మలను సదరు ఉపాధ్యాయుడి ఇంటి అడ్రస్ కు పంపామని, అయితే వాటిని సదరు ఉపాధ్యాయుడు స్వీకరించకుండా తిరస్కరించారని అన్నారు. ఇదే నేపథ్యంలో ప్రభుత్వ నియమావళి ప్రకారం ఆ ఉపాధ్యాయుడిపై శాఖ చర్యలను తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

### జాతీయ రహదారుల పనుల కోసం
## ఇళ్ల నిర్మాణాలు తొలగింపు

**పర్యవేక్షించిన ఆర్.డి.ఒ సువర్ణ**

**గోరంట్ల మార్చి 13 సూర్య న్యూస్** పుట్టపర్తి-గోరంట్ల-బెంగళూరుకు 342వ నెంబర్ నాలుగు వరసల జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం గోరంట్ల మండలంలోని బూదిలి సమీపంలో ఉన్న ఇళ్లను కూల్చివేత పనులను గురు వారం మధ్యాహ్నం పుట్టపర్తి రెవిన్యూ డివిజనల్ అధికా రిణి సువర్ణ పర్యవేక్షించారు. బూదిలి గ్రామ సమీపంలో రాష్ట్ర రహదారి పక్కనే ఎస్సీ కాలనీ ఉంది. ఈ రాష్ట్ర రహదారిని ముదిగుబ్బ పుట్టపర్తి- గోరంట్ల మీదుగా చిమత్తూరు మండలం కోడూరు వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిలోకి అనుసంధానించడానికి 342 వ నెంబర్ నాలుగు వరసల జాతీయ రహదారిగా విస్తరిస్తూ కేంద్రం నామకరణ చేస్తూ పనులకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ఎస్సీ కాలనీ ఇళ్లకు పూర్తి స్థాయి పరిహారం అందించారు. అంతేకాకుండా ఈ కాలనీకి పక్కనే ఎర్రబల్లి రహదారికి ఆనుకుని ఉన్నభూమిని సేకరించి వారికి ఇంటి స్థలాలు కేటాయించనున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పేదల పథకంతో ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించనున్నారు. ఇదిలా ఉండగా.. ఈ కాలనీకి ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ కాలనీలోని ఇళ్లను తొలగించాల్సి ఉండటంతో ముందస్తు చర్యగా.. పోలీసు బందోబస్తుల నడుమ పెద్ద హిటాచిలతో ఇళ్లను కూల్చి కట్టడాలను తొలగించారు. ఈ పనులను ఆర్డీఓ సువర్ణ, జాతీయ రహదారుల డిఇఇ గిడ్డయ్య, తహశీల్దార్ మారుతి, ఇన్స్పెక్టర్ శేఖర్లు పర్యవేక్షించారు. అన్ని నిర్మాణాలను తొలగించే వరకు వీరందరూ అక్కడ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒలు అనిల్, ప్రవీణ్, సల్మాన్, ఓబులేసు, మస్తాన్లతో పాటు సర్వేయర్లు తదితరులు ఉన్నారు.






**రైతులతో పరిహారం సమావేశం:** ముద్దనూరు-పులివెందుల-కదిరి- గోరంట్ల- హిందూపురం 716జి నాలుగు వరసల జాతీయ రహదారి కోసం మండలంలోని గౌనివారిపల్లి వద్ద అదనంగా భూసేకరణ కోసం గురువారం పుట్టపర్తి ఆర్డిఒ సువర్ణరైతులు సమావేశం నిర్వహించారు. ఎకరాకు పరిహారం అందించే వివరాలను రైతులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు పరిహారం పెంచి ఇవ్వాలని ఆర్డిఒ దృష్టికి తీసుకెళ్లారు.

### పాణ్యం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పాణ్యం మార్చి 13సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జిల్లా జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేస్తూ అక్కడ సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగుల సదుపాయాల గురించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల నైట్ డ్యూటీల రోస్టర్ రిజిస్టర్ ప్రకారం షిఫ్ట్ పద్ధతిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నెలకు ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి? ఇందులో సాధారణమైనవి, ఎన్ని, సిజేరియన్ వి ఎన్ని జరుగుతున్నాయని వివరాలు అడిగి





తెలుసుకుంటూ ఎందుకు సిజేరియన్ డెలివరీలే అధికంగా జరుగుతున్నాయని కలెక్టర్ వైద్యాధికారులను ప్రశ్నించారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేస్తూ సిహెచ్సిలో నలుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక అనస్థీషియా డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారని మిగిలిన డాక్టర్లు ఎక్కడ అని కలెక్టర్ ప్రశ్నించగా ఒకరు నైట్ డ్యూటీ చేశారని, మరొకరు ట్రైనింగ్ కు వెళ్లారని వైద్య సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు. ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాల్సిన సమయంలో ట్రైనింగ్ ఎందుకు వెళ్లారని సంజాయిషీ ఇవ్వాల్సిందిగా డిసిహెచ్ఎస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈత హాస్పిటల్ అడ్మిన్ రిజిస్టర్లు, ఫార్మసీ రికార్డ్, డెలివరీ రిజిస్టర్, లేబరేటరీ తదితర రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలను ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో అంతర్గత రోడ్లు, లైటింగ్ లేదని రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే మంజూరు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాణ్యం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని తనిఖీ చేస్తూ సదుపాయాల గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట పాణ్యం తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

శుక్రవారం 14 మార్చి, 2025

## ఛలో పిఠాపురం కార్యక్రమానికి తరలి రండి

**- మండల జనసేన పిలుపు**

**హొళగుంద మార్చి 13 సూర్య న్యూస్:** చలో పిఠాపురం కార్యక్రమానికి తరలిరావాలని జనసేన పార్టీ మండల కన్వీనర్ అశోక్, కోకన్వీనర్ వరాల వీరేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పిఠాపురం నందు భారీ బహిరంగ సభ జరగనుందని ఈ భారీ బహిరంగ సభకు జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. అలాగే పిఠాపురం నియోజకవర్గంలో జరిగే ఈ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు హారుణ్ భాష, కార్యదర్శి శీను ,గంగాధర్, నాయకులు వన్నెసి ,మహేష్,రేణుబసవ, వెంకటేష్ ,రాజశేఖర్, కృష్ణ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాలా రేషలైజేషన్ ప్రక్రియలో వీఆర్వోలకు జరుగుతున్న నష్టంపై కలెక్టర్ వినత పత్రం

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 13 సూర్య న్యూస్ :** జిల్లాలో సచివాలయాల రేషలైజేషన్ ప్రక్రియలో వీఆర్వోలకు జరుగుతున్న నష్టాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వీఆర్వోల సంఘం అధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే పని ఒత్తిడి భారాన్ని కూడా తగ్గించాలని కోరడం జరిగింది. ఇతర ప్రభుత్వ శాఖల పనిని కూడా వీఆర్వోలకు ఇవ్వడం వలన గ్రామాలలో రీసర్వే పనులు ,రెవిన్యూ పనులు ఆగిపోతున్నాయని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వీటిపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, నందిగామ డివిజన్ అధ్యక్షులు కె.లీలా ప్రసాద్, విజయవాడ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ బాజీ, వివిధ మండలల నుంచి వచ్చిన విఆర్వోలు పాల్గొనడం జరిగింది.





## గ్రామం లో పడగ విప్పిన ఫ్యాక్షనిజం..!

**పాతకక్షలు నేపథ్యంలో మైలవరం నియోజకవర్గం లో టిడిపి నేత దాష్టికం..?**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 13 సూర్య న్యూస్** జిల్లా లోని మైలవరం నియోజకవర్గం వెల్లటూరు గ్రామం లో వైసీపీ నేత ఇంటిని టార్గెట్ చేసిన గ్రామ టిడిపి నాయకుడుఇంటి నిర్మాణం పేరుతో ఉద్దేశ పూర్వకంగా 8 అడుగుల మేర గొయ్యిని తవ్విన వైనం,ఇంటికి కి ఆనుకొని గొయ్యి తవ్వడం తో ఇల్లు కూలుతుందనే ఆందోళనలో వైసీపీ నేత కుటుంబం.మీడియాకు సమాచారం ఇచ్చి తమ కుటుంబాన్ని కాపాడాలని కోరారు,గతం లో వైసీపీ తరుపున వార్డు నెంబర్ గా గెలిచిన బాధిత కుటుంబం.నాడు ఒడి ఇప్పుడు అధికారం వచ్చిందని ఇలాంటి దుశ్చర్య కు తెగబడుతున్నట్లు వాదనలు.టిడిపి నేత చర్యలతో గ్రామం లో పురుడు పోసుకుంటున్న ఫ్యాక్షన్ రాజకియం.గొయ్యి తవ్వడాన్ని తప్పుబడుతున్న వెల్లటూరు గ్రామంలోని పెద్దలు.నీ ఇల్లు కూలగోడతా అని శపథం చేసి 8 అడుగులు మేర గొయ్యి తవ్వుతున్నట్లు చెబుతున్న బాధిత కుటుంబం సభ్యులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మాకు న్యాయం చేయాలని వెల్లటూరు గ్రామంలోని పెద్దలను కూడా న్యాయం చేయాలని కోరారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు ఎకో ఫ్రెండ్లీ హెూళీ సంబరాలు

**చర్ల మార్చి13 సూర్య న్యూస్:** హెూళీ పండుగ సందర్భంగా చర్ల మండల పరిధిలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు హెూళీ పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణ మంతా హెూళీ సంబరాలతో పండుగ వాతారణం నెలకోని అంబరా న్నంటాయి. చిన్నారులు వినూత్నంగా పాఠశాల ప్రాంగణం లోని రంగు రంగుల పువ్వుల రెక్కలతో, రంగు పేపర్లను విసిరి హెూళీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చర్ల మండల ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి రమణ మాట్లాడుతూ చిన్నారులకు హెూళీ శుభాకాంక్షలు తెలిపారు. రసాయనాలు కలిపిన రంగులను వాడే బదులు సహజ సిద్ధమైన పువ్వులు, ఆకులు, పసుపు వంటి వాటితో రంగుల మిశ్రమాలను తయారు చేసి పండుగ జరుపుకోవాలని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎం అయిన తుర్రం జ్యోతి, ఉపాధ్యాయులైన జయమ్మ, మంజులవాణి , కళ్యాణి యాదగిరి, సురేష్ బాబు, పిడి శ్రీను పాల్గొని చిన్నారులు పండుగ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేసారు. చిన్నారులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని కృషి చేస్తే జీవితం సప్తవర్ణ శోభితం అవుతుందని ఆకాంక్షించారు.




## శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు



**కృష్ణా/బ్యూరో గూడూరు మార్చి 13 సూర్య న్యూస్:** శ్రీ మహంకాళి అమ్మవారిని గురువారం నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు గూడూరు మండలం ముక్కొల్లు గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న అమ్మవారి జాతర మహెూత్సవంలో భాగంగా సర్పంచ్ సమ్మెట జయ వర్ధన్ ఎంపిటిసి ఎర్రంశెట్టి శ్రీనివాసరావు గూడూరు ఎస్సై సత్యనారాయణ,సీఐ నాగేంద్రప్రసాద్ లతో పాటు తదితరులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి ఉత్సవ కమిటీ ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# యువత పోరు గ్రాండ్ సక్సెస్

**వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల జిల్లా అధ్యక్షులు నాగార్జున, అశ్రిత్‌రెడ్డి**

**నెల్లూరు మార్చి 13 సూర్య న్యూస్** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరంలోని నిర్వహించిన యువత పోరు కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున అన్నారు. ఈమేరకు గురువారం నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. తమ పార్టీ ఇచ్చిన ఒక్క పిలుపుతో వేలాది మంది విద్యార్థులు, తల్లితండ్రులు, ప్రజలు స్వచ్ఛంధంగా తరలి వచ్చి యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందనేందుకు ఇదోక ఉదాహరణ శాంపిల్ మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అన్ని వర్గాలతో పాటు విద్యార్థులు, యువకులకు అనేక హామీలివ్వడం జరిగిందన్నారు. ఆ హామీలను నెరవేర్చకపోవడం వలన యువకులు ఉద్యోగాలు, ఉపాధి లేక రోడ్డునపడ్డారన్నారు. యువకులు, విద్యార్థుల జీవితాలతో అడుకుంటున్న కూటమి ప్రభుత్వానికి బుద్ది చెప్పేందుకే యువత పోరు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కారోనా కష్టకాలంలో కూడా ఇచ్చిన హామీలను 90శాతం నెరవేర్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్నా నేటికి విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగులకు




నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇదేవిధంగా కొనసాగితే మాత్రం రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో తమ నాయకుల సహాయ సహకారంతో యువజన, విద్యార్ధి విభాగాల సంయుక్తంగా తమ పోరాటాలని మరింత ఉధృతం చేసి కూటమి ప్రభుత్వాన్ని గద్ది దించేలా కార్యక్రమాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు. పార్టీ విద్యార్ధి విభాగం జిల్లా అధ్యక్షుడు అశ్రిత్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రియింబర్స్‌మెంట్ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆతరువాత వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీర్చు గార్చిందన్నారు. ఆతరువాత వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులు విద్యనభ్యసించేందుకు ఫీజురియింబర్స్‌మెంట్ పథకాన్ని వందశాతం అమలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఫీజురియింబర్స్‌మెంట్‌ను మరిచిందన్నారు. దాదాపు రూ.7100కోట్లు ఫీజురియింర్స్‌మెంట్ బకాయిలు ఉండగా రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం రూ.2,600కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. అంటే కొంత మంది విద్యార్థులకు మాత్రమే ఫీజు రియింబర్స్‌మెంట్ వస్తుందని మిగిలిన విద్యార్థులను ఏం చేయదలచుకున్నారని ఆయన ప్రశ్నించారు. విద్యాసంవత్సరానికి రూ.3,900 కోట్లు ఖర్చు అవుతుందని ఇందులో రూ.2,800కోట్లు రియింబర్స్‌మెంట్‌కు ఖర్చు కాగా మిగిలిన రూ.1,100కోట్లు హాస్టల్స్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లకు ఖర్చు అవుతుందన్నారు. పరిస్థితిని ప్రజలందరూ గమనిస్తునే ఉన్నారని విద్యార్థులందరూ ఆగ్రహావేశంతో ఉన్నారని చెప్పారు. చంద్రబాబు విద్యార్థులను విస్మరించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని విమర్శించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం లాఠీ దెబ్బలు తింటుంటే విద్యాశాఖ మంత్రి లోకేష్ మాత్రం విదేశాల్లో క్రికెట్ చూస్తూ కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. సమస్యలపై ప్రశ్నిస్తానన్న డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ ఎక్కడ ప్రశ్నిస్తునారో అర్థంకావడం లేదన్నారు. విద్యార్థులు, యువకుల పక్షాన నిలబడి వారి సమస్యలపై న్యాయ పోరాటం చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

## సాయిబాబాకు బండి కుటుంబ సభ్యులు బహూకరించిన వెండి ఊయల





ఆలయ కమిటీ సభ్యులకు ఊయల అందిస్తున్న దృశ్యం

**రాయదుర్గం మార్చి 13 సూర్య న్యూస్** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, సాయి బాబా ఆలయ గౌరవాధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప తన సతీమణి సరస్వతి కుటుంబ సభ్యులు తో కలిసి సాయిబాబాకు వెండి ఊయల బహుకరించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో కుటుంబ సభ్యులు హరీష్ కుమార్, భారతి, కృష్ణవేణి, లోహిత్, నరసారెడ్డి, నరేంద్ర లతో కలిసి ముందుగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు రాధాకృష్ణ, కోశాధికారి లక్ష్మన్న ల చేతుల మీదుగా వెండి ఊయల ను బాబా వారికి బహుమానంగా అంద చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి మాట్లాడుత భక్తులకు ఆధ్యాత్మిక బోధన చేయడానికి బాబా దేవదూతగా అవతారం ఎత్తారని మానవులు త్రికరణ శుద్ధితో వెలగాలన్న సందేశాన్ని బోధించడం మానవళికి బాబా సూక్తులు మార్గదర్శమని ఆయన కొనియాడారు. మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరూ తమ జీవన ప్రమాణంలో భాగంగా ఆధ్యాత్మిక చింతనలో మెలగడం అత్యుత్తమమైన మార్గమని ఇది మానవ జన్మకు ముక్తి, మోక్షమని బాబా బోధించిన ఈ ఆధ్యాత్మిక బోధనలను తప్పక పాటించి తమ జన్మను మానవులు సార్థకం చేసుకోవాలని ఆయన కోరారు.

## ల్యాబ్ టెక్నీషియన్ కు ఘనంగా సన్మానం

**దేవనకొండ మార్చి 13సూర్య న్యూస్ :** ప్రపంచ లాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న శ్రావణ్ కుమార్ కు స్థానిక వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా వారు శ్రావణ్ సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రావణ్ ను దేవనకొండ మరియు పుచ్చకాయల మాడ %ూఎజ% లోపని చేస్తూ తన పరిధిలో అందరికీ న్యాయం చేస్తున్నాడని వారి సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్లు రంగస్వామి, మద్దిలేటి, జయలక్ష్మి, హనుమంతమ్మ పి ఎస్ సి సిబ్బంది పాల్గొన్నారు.





## అనాథ మహిళకు అంత్యక్రియలు నిర్వహించిన సింహాద్రి రావు భవానిలు

**నెల్లూరు మార్చి 13 సూర్య న్యూస్** పది రోజుల క్రితం కోవూరు మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ అయిన వారు ఎవరూ ఆదరించక రోడ్ మీద పడి వున్న వెంకటరమణమ్మ 38 సం ను కోవూరు ఆశ వర్కర్ సాయంతో బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు భవాని లు చేరదీసి ఆదరించారు నయం కాని వ్యాధితో బాదపడుతున్న వెంకటరమణమ్మ కు మంచి వైద్యం చేయించినా పలితం లేక బదవారం తెల్లవారు జామున చనిపోయింది తన బందువులకు సమాచారమివ్వాలని సింహాద్రి రావు ఎంతప్రయత్నించినా అయిన వారు ముఖం చాటేశారు, అన్నీ తామై సింహాద్రి భవానిలు అంత్యక్రియలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ వెంకట రమణమ్మ అనాథ అయినా తన బిడ్డలా చూసుకున్నా పలితం లేక పోయిందని,అనాథ మహిళకు అన్నీతామై అంత్యక్రియలు చేయడం పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నామన్నారు.






## పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ :శశికళ, కొండారెడ్డి**

**మహానంది మార్చి 13 సూర్య న్యూస్** పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహా నంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శా లలో చదివే ప దో తరగతి విద్యార్థులకు అట్ట లు, పెన్నులు, పెన్సిల్ లను పం పిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత కొండారెడ్డి జ్ఞాపకార్థంగా, విద్యార్థిని, విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి, పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకోవాలన్నారు. పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి,పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు పాములేటి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్, తదిరులు పాల్గొన్నారు.



# అడవి సంపదను దోచుకుంటున్నఅక్రమార్కులు..!

**చోద్యం చూస్తున్న అడవి శాఖ అధికారులు..?...పని చేయండి...అటవీ సంపదను దోచుకెళ్లండి..!**

**మహానంది మార్చి 13 సూర్య న్యూస్:** మండల పరిధిలోని మహానంది, గాజులపల్లె, బసాపురం ,తిమ్మాపురం,గ్రామాల పరిధి నుండి యదేచ్ఛగా సాగుతున్న అడవి సంపద నంద్యాల రేంజ్ అటవీ శాఖలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తాజాగా మహానంది మండలం లో గురువారం తెల్లవారుజామున తిమ్మాపురం బీటులో పాలేరువాగు మోటు దగ్గర వెదురు,కలపను ఎద్దుల బండ్లలో తరలించినట్టు తెలుస్తుంది.అయితే ఇందులో అటవీశాఖ అధికారుల కీలక పాత్ర పోషిస్తున్నట్లు, వారికి పని చేస్తే చాలు ఎంతటి కలపనైనా తరలించుకోవచ్చు? మాకు పని చేయండి మీకు కావల్సిన అటవీ సంపదను తీసుకొని వెళ్ళండి అని హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఎద్దుల బండ్లులో అటవీ సంపదను తరలిస్తున్న అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు పాలేరు వాగులో నుంచి ఇసుక తరలిస్తున్నారని వార్తాపత్రికల్లో రావడంతో అధికారులు పాలేరు వాగు గుండా వెళ్లకుండా జెసిపి తో కాలువ తీపించారు, అయితే ఇసుక మాఫియా కు దారులెన్నో రూటు మార్చి మరి రెండు ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించి అటవీ సంపదను కొల్లగొట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## హేమాద్రి సిమెంట్స్ తొలగించిన కార్మికులను

# వెంటనే విధుల్లో తీసుకోవాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 13 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి గ్రామ సమీపంలో గల హేమాద్రి సిమెంట్స్ లో అక్రమంగా తొలగించిన కాంటాక్టు ఎన్ ఎం ఆర్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్, జగ్గయ్యపేట మండల సిఐటియు కార్యదర్శి ఎస్.కే.గౌస్ మియా, ఉపాధ్యక్షులు కోట రవి లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని వేదాద్రి సిమెంట్స్ లో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్, ఎన్.ఎం.ఆర్ లను యాజమాన్యం మార్చి 1 నుండి ఎటువంటి నోటీసు లేకుండా అక్రమంగా విధులు నుండి తోలగించారని అన్నారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి కార్మికులు కృషి చేశారని అర్థాంతరంగా పని నుండి నిలిపివేయడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కనీసం వారికి రిట్రెంచ్మెంటు బెనిఫిట్స్ కూడా ఇవ్వలేదని తెలిపారు. పి.ఎఫ్ సక్రమంగా చెల్లించలేదన్నారు. ఫ్యాక్టరీలో కనీస వేతనాలు చట్టాలు అమలు చేయలేదన్నారు. ఫ్యాక్టరీ నష్టాలకు యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్నారు. సిమెంట్ ఇండస్ట్రీ అత్యధిక లాభాలు వచ్చే ఇండస్ట్రీ అన్నారు. యాజమాన్యం నిర్వాహణ లోపాలు సరి చేసుకోకుండా కార్మికులను తొలగించడం అన్యాయం అన్నారు. ఫ్యాక్టరీ లో ఉత్పత్తి ప్రారంభించడానికి ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన యాజమాన్యం పరిష్కరించుకోవాలని, ఫ్యాక్టరీ రన్ చేయాలన్నారు. తొలగించిన ప్రతి కార్మికుడిని విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కార్మికులను విధుల్లోకి తీసుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆటోనగర్ కాలనీలో సీసీ రోడ్లు, కాలువలు

# ఏర్పాటు చేయాలి

**డోన్ మార్చి 13 సూర్య న్యూస్** మున్సిపల్ అధికారులు పాలక పక్షం నిర్లక్ష్య ధోరణితో పట్టణంలోని 28వ వార్డు ఆటోనగర్లో సిసి రోడ్లు కాలువలు లేక కాలనీ ప్రజలు దుర్భర



జీవితం గడుపుతున్నారని తక్షణమే సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ తారకరామ్ నగర్ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా పట్టణ కమిటీ సభ్యులు శివరాం నక్కీ హరి డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పాదయాత్ర పట్టణంలోని 28వ వార్డులో నిర్వహించి కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ డోన్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడి 20 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదని మున్సిపల్ అధికారులు పాలక పక్షాలు మారుతున్నాయి కానీ ప్రజల కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల సందర్భంలో అధికార ప్రతిపక్ష పార్టీలు అనేక కల్లబొల్లి హామీ ఇస్తూ ప్రజలను మభ్యపెడుతూ అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సమస్యలను ప్రజల కనీస అవసరాలను తీర్చడం మానేసి వారి ఆదాయాన్ని పెంచుకునే పనిలో నిమగ్నం అవుతున్నారన్నారు మున్సిపల్ అధికారులు వార్డు పర్యటనలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే పనిని గాలికి వదిలి ఒకపక్క రాజకీయ నాయకుల పూజ చేస్తూ మరోపక్క ప్రజల నుండి ముక్కు పిండి పన్నుల రూపాన డబ్బులు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులకు అనేక సంవత్సరాలుగా 28వ వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న సిసి రోడ్లు కాలువలు లేని సమస్యలు అధికారులకు కనబడలేదా అని వారు ప్రశ్నించారు సాయంత్రం 6 దాటిన తర్వాత కాలనీలోని ప్రజలు బయటికి రావాలంటే ఎక్కడ కిందపడి ప్రమాదాలకు గురవుతామోనని భయపడి బతికే పరిస్థితి దాపురించిందని వర్షాకాలంలో ఈ కాలనీలోని ప్రజల కష్టాలు అన్నాచితంగా తయారయ్యాయని వర్షం పడితే కాలనీలోని ఇండ్ల ముందర చిన్నపాటి చెరువులుగా మారుతున్నాయని వారు తెలిపారు ఇప్పటికైనా పట్టణంలోని 28వ వార్డు ఆటోనగర్లో సీసీ రోడ్లు కాలువలు ఏర్పాటు చేయాలని లేనియెడల కాలనీలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శ్రీనివాసులు కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## హెబ్బూరు క్యాంపు రహదారికి...

# తారు రోడ్డు పనులు ప్రారంభం

**హొళగుంద మార్చి 13 సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బూరు క్యాంపు రహదారికి గురువారం మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని



వెంకట శివప్రసాద్ సోదరుడు మిక్కిలినేని శ్రీనివాసులు, బిఎన్ఆర్ కాంట్రాక్టర్ రఘునాథ్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ,డీఈ వెంకటేశులు, మనోహర్ లు తారు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తారు రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రహదారికి నోచుకోని హెబ్బూరు క్యాంపు రహదారికి తారు రోడ్డు రావటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొడాలి వేణుబాబు, గోపి, రాజేంద్రప్రసాద్, బసవరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్న సోమేశ్వర స్వామి రథోత్సవాలు







**సి.బెళగల్ మార్చి 13 సూర్య న్యూస్**

మండలంలోని పొలకల్ గ్రామంలో స్వయంబుగా వెలిసిన పార్వతీ పరమేశ్వరులు గంగాదేవి పార్వతీదేవి, మరియు చాముండేశ్వరి దేవిల రథోత్సవాలను అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవం కర్నూలు జిల్లాలోని అత్యంత ఆదరణ కలిగినదిగా ఆలయ కమిటీ నిర్వాహకులు చెబుతున్నారు. ఈ రథోత్సవ ఉత్సవాలకు తగిన భద్రతను కల్పించామని ఉత్సవాలలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బం దోబస్తు ఇస్తున్నామని సి బెలగల్ ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు.

## చెత్తను సేకరించండి-గ్రామాలను...

# పరిశుభ్రంగా ఉంచండి

**- డి ఎల్ పి ఓ నూర్జహాన్**

**హొళగుంద మార్చి 13 సూర్య న్యూస్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రీన్ అంబాసిడర్లు ప్రత్యేక పాత్రను పోషించాలని ఆదోని డివిజన్ డిఎల్పిఓ నూర్జహాన్ అన్నారు.





ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక చెత్త నుండి సంపద కేంద్రం (ఎస్ డబ్ల్యూ పిసి) మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చల్వాది రంగమ్మ అధ్యక్షతన, ఈవోపీఆర్డీ చక్రవర్తి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ నేతృత్వంలో చెత్త నుండి సంపద కేంద్రం తయారు చేయటం పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని హాలహర్వి ఈవోపీఆర్డీ రామాంజనేయులు, డిపిఆర్ సునీత మరియు హాలహర్వి, హొలగుంద పంచాయతీ సెక్రటరీలు, క్లాప్ మిత్ర, గ్రీన్ అంబాసిడర్ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఎన్నో పారిశుధ్య పనులను చేపట్టారని, ముఖ్యంగా గ్రామాల పారిశుధ్యం పై శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అలాగే గ్రీన్ అంబాసిడర్ లు, క్లాప్ మిత్రలు తమ వంతు బాధ్యతగా గ్రామాలలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేస్తూ ప్రజలకు తడి పొడి చెత్త తో పాటు హానికరమైనటువంటి చెత్త పై కూడా అవగాహన కల్పించాలని అన్నారు. వారు సేకరించిన తడి పొడి చెత్తలను వేరు చేసి చెత్త నుండి సంపద తయారు చేయటం అలాగే కృత్రిమ సహజ సిద్ధమైన ఎరువు తయారు చేయటం వంటి వాటిని ప్రణాళిక బద్ధంగా చేయాలని అన్నారు. చెత్త నుండి సేకరించిన వ్యర్థాలతో సహజ సిద్ధమైన ఎరువులు ఏ విధంగా తయారు చేస్తారో సూచిస్తూ, రైతులు ఆ సహజ సిద్ధమైనటువంటి ఎరువులు ఉపయోగించేలా చూడాలన్నారు. అంతేకాకుండా బిన్ – బ్యాగ్ పద్ధతి ద్వారా తడి చెత్త ,పొడి చెత్త వేరు చేస్తూ పరిసరాలలో ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలో కూడా ప్రజలకు సూచించాలన్నారు. ప్రతి ఒక్క క్లాప్ మిత్ర ,గ్రీన్ అంబాసిడర్ తమవంతుగా గ్రామాలలో పర్యటించి చెత్త సేకరణ లక్ష్యంగా పనిచేస్తూ, ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వారి ఆరోగ్యం కూడా రోగాల బారిన పడకుండా జాగ్రత్తగా కాపాడుకోవచ్చునని సూచించాలన్నారు. ఇందుకు పంచాయతీ సెక్రటరీలు కూడా వారికి సహకరించాలని కోరారు. అనంతరం హొళగుంద చెత్త సేకరణ సంపద కేంద్రాన్ని పరిశీలించి చెత్త సేకరణ సంపద సృష్టించటంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ చూపుతున్న శ్రద్ధను అభినందించారు. అలాగే హాలహర్వి మండల పంచాయతీ సెక్రటరీలు కూడా చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హొళగుంద సర్పంచు తనయుడు పంపాపతి, హాలహర్వి పంచాయతీ సెక్రటరీలు మంజు,నిరంజన్, హొళగుంద పంచాయతీ సెక్రటరీలు షఫి, రాజ్ కుమార్, రంగస్వామి, నాగరాజు, పారిశుద్ధ కార్మికు లు, గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో మహిళ మృతి

**గోరంట్ల మార్చి 13 సూర్య న్యూస్** మండలంలోని పంచాయతీ కేంద్రం కరావులపల్లి తాండాలో కె. తిప్పిబాయి (49)అనే మహిళ గురువారం సాయంత్రం విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఇందుకు సంబంధించి మందలపల్లి గ్రామ రెవిన్యూ అధికారి అశోక్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఇంట్లో వీటి సొంపు నిండింది. ఇందులోని నీరు ఇంటిపై ట్యాంకు వేయడానికి మోటారుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వబోతుండగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడే కుప్పకూలిపోయింది. ఇదిలా ఉండగా.. ఇంటి పక్కనున్న వారు తిప్పిబాయి ఎంత సేపటికి బయటకు రాలేదని వెళ్లి చూడగా.. వరండాలో విగత జీవిగా పడి ఉండటం చూశారు. వెంటనే పొలంలో ఉన్న కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అందురూ వచ్చి చూడగా.. అమె పక్కనే విద్యుత్ మోటారు తీగలు ఉండటంతో విద్యుత్ షాక్ గురైనట్లు కుటుంబీకులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో పెరిగిన

# మతపరమైన దాడులు - ఎస్డీపీఐ

**హొళగుంద మార్చి 13 సూర్య న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మతపరమైన దాడులు అధికమయ్యాయి ఎస్డిపిఐ రాష్ట్ర




నాయకులుచాంద్ భాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుస్ సుభాన్, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ తాహిర్ తదితరులు కడప కేంద్రంగా పత్రికా ప్రకటనను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం బిజెపి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో మతపరమైన దాడులకు పాల్పడటం బిజెపి ఎత్తుగడలకు నిదర్శనమని మండిపడ్డారు. అలాగే రాయచోటి ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని విచారణ చేయకుండానే స్థానిక సీఐ చంద్రశేఖర్ ను వి ఆర్ కు పంపటం న్యాయం కాదని, రాయచోటి ఘటనపై సమగ్ర విచారణ జరిపి చంద్రశేఖర్ను తిరిగి విధులలో కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. బిజెపి ఎత్తు గడలకు రాష్ట్ర ప్రభుత్వంలోని టిడిపి అధినాయకత్వం పావులు కదపకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు జాబీర్, అలీ ఖాన్, అక్బర్ అలీ, కడప జేఏసీ కమిటీ కన్వీనర్ సయ్యద్, అహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడిని అంటే

# ఊరుకునేది లేదు

**కోవూరు మార్చి 13 సూర్య న్యూస్** కోవూరులోని వైయస్సార్ సిపి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు.గతంలో రైతుల మద్దతు ధర కోసం



విడవలూరు నందు నిర్వహించే ర్యాలీకి సంబంధించి గతంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు రైతుల మేలు కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించిన సందర్భంగా కొంతమంది వ్యక్తులు స్పందించి టిడిపి కార్యకర్తలు మండల నాయకులు ఎల్లయ్యపాలెం ఎంపిటిసి గరికపాటి రాజేంద్ర మాట్లాడిన వ్యాఖ్యలకు అనుగుణంగా ఈరోజు కోవూరు వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు ఎస్సీ సెల్ వైఎస్ఆర్సిపి కోవూరు నియోజకవర్గ అధ్యక్షుడు అనపల్లి ఉదయభాస్కర్ అధ్యక్షతన, పోలవరపు సుబ్బరాయుడు, శ్రీధర్, మధు ఈ కార్యక్రమంలో కార్యకర్తల సమక్షంలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ చలపతిరావు మీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామంటూ వ్యాఖ్యలు చేసిన వారు జాగ్రత్తగా ఉండాలని, మీరు చలపతిరావుని వ్యాఖ్యానించే స్తోమత మీకు లేదని గరికపాటి రాజేంద్ర కు జాగ్రత్తగా ఉండమని వార్నింగ్ ఇచ్చారు, ముందస్తు కాలంలో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. డి సి ఎం ఎస్ చైర్మన్గా ఉన్నప్పుడు రెండు కోట్ల 30 లక్షలు అన్యాక్రాంతం జరిగిందని టిడిపి కార్యకర్తలు పేర్కొన్న వివాదంపై మాట్లాడుతూ దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు ఉన్న మేము ఎదుర్కొనే దానికి సిద్ధంగా ఉన్నామని, ఒక జిల్లాలోని ఒక పేరు ఉన్న ఒక దళిత నాయకుడు పై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమైన పేర్కొన్నారు.

## అలంకారప్రాయంగా మారిన...

# ఎస్బిఐ ఏటిఎమ్ని రిపేరు చేయండి : సి.పి.ఐ

**విజయవాడ మార్చి 13 సూర్య న్యూస్** ఎన్నోరోజుగా అలంకార ప్రాయంగా మారిన చిట్టినగర్ కుండల మార్కెట్ సెంటర్ లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్ బి ఐ ఏటీఏమ్ ని రిపేరు చేయించాలని స్థానిక సి పి ఐ నాయకులు బ్యాంకు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేడు చాలామంది విలువైన సమయాన్ని వృథా చేయకుండా దైనందిన జీవితంలో ఏటిఎమ్ నివినియోగించుకొంటున్నారు.అలాంటి చౌకర్యాలను ప్రజలకు అలవాటు చేసిన బ్యాంకు అధికారులు ఏటీఎమ్ లు 24 గంటలు అందుబాటులో ఉండేలా చేశారు. అంతా భాగానే వుంది కానీ సాంకేతిక అంతరాయం ఏర్పడిన వెంటనే ఏటీమ్ లను రిపేరు చేయడంలో అశ్రద్ధ వహించడం సరైనది కాదని నగర సీపీఐ కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్,సీపీఐ47,48,డివిజన్ల ఇంచార్జి డి వి రమణ బాబు,48 వ, డివిజన్ సీపీఐ కార్యదర్శి కే వెంకటేశ్వరరావు






స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏటీఏమ్ పనిచేయక పోవడంతో అది ఆకతాయిలు తమ అడ్డాగా మర్చికొని ఆగడాలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

సూర్య



శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించిన

# ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి మార్చి13 సూర్య న్యూస్ :** మండల కేంద్రము లొ శుక్రవారం జరగబోవు రథోత్సవానికి సంబంధించిన పనులను పర్యవేక్షించి, ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్న తాడిపత్రి శాసన సభ్యులు అష్మిత్ రెడ్డి ,అనంతరం ఆలయ వేద పండితులు దేవాదాయశాఖ అధికారులు, శాసనసభ్యులు అష్మిత్ రెడ్డి కి స్వాగతం పలికారు. తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు జె.సి. అష్మిత్ రెడ్డి



మాతృమూర్తి కి ఆలయ విశిష్టత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, మండల తెలుగుదేశం నాయకులు, జెసి అభిమానులు, స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని


# ప్రయాణించే విధంగా చూడాలి

**ప్రతి ఒక్కరూ డ్రైవింగ్స్ లైసెన్స్ తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని రవాణా శాఖ సేవలపై మరియు సమస్యలపై నేరుగా ప్రజలకు సూచనలు అందజేసిన జిల్లా కలెక్టర్..**

**అనంతపురం :** ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని ప్రయాణించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుండి 8:15 గంటల వరకు నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో రవాణా శాఖ సేవలపై మరియు సమస్యలపై నేరుగా ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను తెలియజేయగా, రవాణా శాఖ సేవలపై మరియు సమస్యల పరిష్కారం నిమిత్తమే ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్స్ లైసెన్స్ తీసుకోవాలని మరియు ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. – ఈ సందర్భంగా ఫోన్ ద్వారా గార్లదిన్నె నుండి మహబూబ్ బాషా చిన్న చిన్న పిల్లలు వాహనాలు నడుపుతున్నారని, అలాగే ప్రమాదాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని, వారు హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా వాహన నడుపుతున్నారని, అది నేరమే కానీ వారిని పోలీసు వారు ఆపి ఫైన్ వేస్తున్నారని, ఆ ఫైన్ ను మీసేవ కేంద్రాల్లో కట్టాలని పంపడం వలన ఫైన్ రూపాయలు 130 వేస్తే దానిని మీసేవ కేంద్రాల్లో అదనంగా 30 రూపాయలు కట్టడం జరుగుతున్నదని, అలాకాకుండా వారికి ఒక యాప్ ఉన్నట్లయితే 30 రూపాయలు తగ్గుతుందని, ఈ సౌకర్యాన్ని కల్పించమని కోరడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి లైసెన్స్ తీసుకోవాలని, వీటిని ఉపయోగించడం వలన ఎలాంటి రుసుము కట్టనవసరం ఉండదని కదా, ఈ విషయాన్ని మీరు గమనించి ప్రతి ఒక్కరూ ఈ నియమాలను పాటిస్తే సురక్షితంగా ఉంటుందని, అలాగే తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడానికి లేదని, అలా ఇచ్చినట్లయితే తల్లితండ్రులు కూడా క్రైమ్ వారు అవుతారని, అలాగే తల్లిదండ్రులకు స్టేషన్ పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతున్నదని, ఈ విషయమై ప్రభుత్వం రవాణా శాఖ అధికారులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, అలాగే మీరు కూడా సామాజిక బాధ్యతతో పిల్లలకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. – అనంతపురం రూరల్ లోని ఆకుతోటపల్లి నుండి బాబు ఇంటెల్ కాలేజ్ రోడ్డులో స్కూల్స్, కాలేజీలు ఉండటం వలన రోడ్డు దాటుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని డివైడర్లు, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయమై రవాణా శాఖ, పోలీసు వారు కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. – గార్లదిన్నె మండలం కోటంక వెంకట్రాముడు అనంతపురం నుండి కోటంక గ్రామానికి 2014లో రెండు బస్సులు ఈ ప్రాంతానికి ఉండేవని, ప్రస్తుతం విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం బస్సులు మాత్రమే నడుపుతున్నారని, 20 కిలోమీటర్లు పురుషులు బైకులలో వెళ్లడం జరుగుతున్నదని, మహిళలకు చాలా ఇబ్బందిగా ఉందని, ఇంకా అదనంగా బస్సులను ఈ ప్రాంతానికి నడపాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు మీ ప్రాంతానికి పరిశీలించి అదనపు బస్సు అవసరమైనచో ఇంకొక బస్సును మీ ప్రాంతంలో నడిపేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు.– ఈ సందర్భంగా 17 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిసి వీర్రాజు, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన పింఛన్ల రీ వెరిఫికేషన్



**మడకశిర :** పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రెండో రోజైన గురువారం కూడా వికలాంగుల పింఛన్లను రీవెరిఫికేషన్ చేశారు. డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్యర్యంలో రీ వెరిఫికేషన్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విక లాంగులు తమ పింఛన్లను రీ వెరిఫికేషన్ చేశారు. దాదాపు 52 మంది పింఛన్లను రీవెరి ఫికేషన్ చేశారు. రీవెరిఫికేషన్ వృద్ధులు గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. రీ వెరిఫికేషన్ పేరుతో తమను ఇబ్బందులు పెట్టడం సరికాదని వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెలుగు సీసీలు మంజునాథ్, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదించిన...

# ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక ఇవ్వండి

**నీటి విడుదల లో అక్రమాలకు పాల్పడకుండా పర్యవేక్షణ చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 13సూర్య న్యూస్ :** జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల వివరాలతో పాటు ప్రతిపాదించిన ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకేసుల జలాశయం, గాజులదిన్నె ప్రాజెక్ట్, పందికోన రిజర్వాయర్, కృష్ణగిరి రిజర్వాయర్, హంద్రీనీవా విస్తరణ పనులు, పులికనుమ రిజర్వాయర్, 68 ట్యాంకులు నింపడం, గుండ్రేవుల రిజర్వాయర్ గురించి కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులతో చర్చించారు. ఈ ప్రాజెక్టుల నీటి సామర్థ్యం, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ, ఆయకట్టు వివరాలు, లబ్ది పొందుతున్న మండలాలు గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ ద్వారా మరింత ఆయకట్టుకు నీరందించేందుకు వీలుగా రిజర్వాయర్ కు సంబంధించి మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు రూ.210 కోట్లతో రూపొందించిన ఎస్టిమేట్స్ ను త్వరితగతిన ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హంద్రీనీవా విస్తరణ పనులకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న పనులను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ ఏడాది జూన్ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హంద్రీనీవా ద్వారా 68 ట్యాంకులను నింపడంలో భాగంగా జిల్లాలో ఉన్న 39 చెరువులకు గాను






ఇప్పటివరకు 33 చెరువులకు నీరు నింపడం జరిగిందని, మిగిలిన ట్యాంకులను కూడా త్వరితగతిన నింపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 33 చెరువులు ఫుల్ గా నింపారా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. 23 ట్యాంకులను ఫుల్ గా నింపామని, 10 ట్యాంకులను కు పాక్షికంగా నీరు నింపడం జరిగిందని అధికారులు తెలుపగా, పూర్తి వివరాలను తనకు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలు, అవసరమైన నిధులు, అలాగే గుండ్రేవుల, ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో అందచేయాలని కలెక్టర్ జలవనరుల శాఖ ఎస్ఈని ఆదేశించారు..కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో ఈ అంశంపై ప్రజంటేషన్ ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.తుంగభద్ర దిగువ కాలువ చివరి ఆయకట్టు రైతులకు డబ్బులిస్తేనే నీళ్ళు ఇస్తాం అని పత్రికల్లో వచ్చిన వార్తలపై కలెక్టర్ అధికారులను వివరణ అడిగారు..డబ్బు వసూళ్ల వంటి అక్రమాలు జరగకుండా ఇంజనీర్లు తగిన పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జలవనరుల శాఖ ఎస్ ఈ ద్వారకనాథ్ రెడ్డి, హంద్రీనీవా ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈ ఈ లు, డిఈ లు శైలేష్, రామకృష్ణ , విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అరుగుల చంద్రయ్య మృతి

**ఆత్రేయపురం మార్చి 13 సూర్య న్యూస్ :** రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం చెందిన అరుగుల చంద్రయ్య 83 సం, ర్యాలీ దిన కార్యక్రమానికి బయలుదేరి ర్యాలీ దగ్గరలో నడిచి వెళ్లేసరికి వెనక నుండి వస్తున్న కిస్కి ట్రాక్టర్ వెనక వైపు నుండి చంద్రయ్యను బలంగా ఢీకొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి కేసు నమోదు చేసి మృతి దేహాన్ని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అలాగే ఎస్సై శ్రీనివాస్ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కొవ్వూరులో పలు స్కూల్ లు రేషన్ షాపులు

## ఫుడ్ కమీషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ తనిఖీ

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి13సూర్య న్యూస్:** కొవ్వూరు లో పలు స్కూల్ లు రేషన్ షాపు లు, సందర్శించారు..అనపర్తి గాంధినగర్ , సునందపేట , ఇందిరా నగర్ , షారోనుపురం టీటీడీ కళ్యాణ్ మండపంలో అంగన్వాడీ సెంటర్ సందర్శించారు. స్టాక్ రికార్డు లు సరిగ్గా నిర్వహించక పోవడం పై సీడీపీఓ మరియు సూపర్ వైజర్ లకు మెమో ఇవ్వమని ఐసీడీఎస్ పీడీ కే. విజయ కుమారి నీ ఆదేశించారు. లక్ష్మి నర్సాపురం లో డా బి ర్ అంబేద్కర్ గురుకులం హాస్టల్ ను , అనపర్తి లోని జెడ్పీ హై స్కూల్ ను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ ప్రకారం ఆహారంపెట్టాలనీ ఆదేశించారు. విద్యార్థులు తో కలిసి భోజనం చేసి ఆహార లోటు పాట్లను అడిగి తెలుసుకున్నారు.





అనపర్తి ఏరియా హాస్పిటల్ లో %ూవీవీవ్% పథకం గురించి అక్కడ రోగులకు, వారి సహాయకులకు అవగాహనా కల్పించారు. హాస్పిటల్లో ఇచ్చే ఆహారంను తనిఖీ చేసి లోపాలను సరిచేయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచనలు చేశారు ఈకార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ కుమారి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి. రాధిక , గిరిజన సంక్షేమ జిల్లా అధికారి కే ఎన్ జ్యోతి , సాంఘిక సంక్షేమ అధికారులు, బిసి వసతి గృహాల అధికారులు , తూనికలు కొలతలు, జిల్లా ఆహార భద్రత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశి నాయన ఆశ్రమం రక్షణ కోసం కేంద్ర పర్యావరణ అటవీశాఖ శాఖ మంత్రిని కలిసిన ఎంపీ దగ్గుబాటి పురుండేశ్వరి

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 14 సూర్య న్యూస్:** కాశినాయన ఆశ్రమ రక్షణ కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కోరింది. ఈ మేరకు ఆయనకు ఈ బృందం ఒక వినతిపత్రం అందజేసింది. నంద్యాల జిల్లా నల్లమల అడవిలోని జ్యోతి క్షేత్రంలో ఉన్న కాశినాయన ఆశ్రమాన్ని పరిరక్షించాలని అందులో కోరారు. నల్లమల అటవీ ప్రాంతంలో స్థాపించబడిన జ్యోతి క్షేత్రం ఆశ్రమం ఆధ్యాత్మిక సాధకులు, పేదలకు ఆశ్రయంగా మారిందని, కరవు తీవ్రత అధికంగా ఉండే రాయలసీమలో, వేలాది మంది రైతులను ప్రభావితం చేసిన శ్రీ కాశినాయన వారి ఆధ్యాత్మిక బోధనలు అన్నదానక్షేత్రాల ఏర్పాటుకు ప్రేరేపించాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో 100కి పైగా అన్నదాన సత్రాలు నిస్వార్థంగా సేవలందిస్తున్నాయన్నారు. కాశినాయన సేవలకు గౌరవ సూచకంగా కడప జిల్లాలోని ఒక మండలానికి "శ్రీ అవధూత కాశినాయన మండలం అని ప్రభుత్వం పేరు పెట్టిందని గుర్తు చేసారు.అయితే, జాతీయ వన్యప్రాణి మండలి (%చీదీఔ%) ప్రతికూల సిఫార్సుల ఆధారంగా, జ్యోతి క్షేత్రంలో ఉన్న కాశినాయన ఆశ్రమాన్ని అటవీ శాఖ బుల్డోజ్ చేయాలని తీసుకున్న నిర్ణయం భక్తుల్లో తీవ్ర అసంతృప్తిని, రాయలసీమ జిల్లాల్లో అలజడిని రేకెత్తిస్తున్నదని ఈ ప్రతినిధిబృందం అభిప్రాయపడింది.కడప జిల్లా నుండి ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, కె. రతీష్ రెడ్డి, వి. శశిభూషణ్ రెడ్డి, సి. భూపేష్ రెడ్డి, సి. రాజేష్ రెడ్డి, పి. సురేష్, మద్దూరు నాగరాజు, ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ పోలేపల్లి, స్వామి విరజానంద, బొమ్మన సుబ్బారాయుడు, సంగారెడ్డి శ్రీరామచంద్ర, పి. ఉమాకాంత్ రెడ్డి సహా 13 మంది నేతలతో కలిసి దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర మంత్రిని కలిశారు. కాశినాయన ఆశ్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను వివరించి, దీనికి ప్రత్యేకంగా భూమిని కేటాయించాల్సిన అవసరాన్ని వారు మంత్రికి వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఈ పవిత్ర ఆశ్రమాన్ని పరిరక్షించాలని, శ్రీ కాశినాయన వారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ, ఆశ్రమ రక్షణకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.





హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ...

# మన సంప్రదాయలు, సంస్కృతులను కాపాడుకోవాలి

**రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ... కాకవాడ గ్రామంలో ఘనంగా హిందూ ఆత్మీయ సమ్మేళనం**

**తూర్పుగోదావరి/ గోకవరం మార్చి 13సూర్య న్యూస్:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ మన సంప్రదాయలు, సంస్కృతులను కాపాడుకోవాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం మండలం కాకవాడ గ్రామంలో కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన హిందూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాకవాడ,తూన్నూరు, వేములకొండ, రాగోటా, చెలకవీధి, తిరుగటీ రాళ్లు, పీరుకొండ, లంగపాకలు, కొయ్యలగూడెం, మర్రివాడ, చిలకమామిడి, దార్లవలస, అకూరు, తదితర గ్రామాల నుంచి వేలాదిగా గిరిజనులు తరలివచ్చారు. తొలిత గిరిజనలు ఆయనకు డప్పు వాయిద్యాలతో, హారతులు పట్టి పూలమాలలు వేసి, గిరిజన కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వల చేసి కంబాల శ్రీనివాసరావు కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశం విశ్వ గురువని అన్నారు మన పూర్వికులు, పెద్దలు మనకిచ్చిన కట్టుబొట్టు, మన పుట్టుక, సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తారం వాసులు





మర్చిపోకుండా కొనసాగించాలన్నారు. మతం అంటే జీవన విధానమని, కానీ మతాన్ని దేవుడి కింద మర్చి రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అన్న తమ్ముళ్ల కలిసి ఉంటున్న మన మధ్య చిచ్చు పెట్టి విడతీయాలని చూస్తున్నారన్నారు. దేవుడు ఒకటే ఉంటారని, అవి పంచభూతాలగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు దీనిని గుర్తించాలన్నారు. మన దేశ ప్రాముఖ్యత, గొప్పతన్నాని విదేశీ సైతం ఆచరిస్తున్నారని, మనం మట్టుకు గుర్తించలేక పోతున్నామన్నారు. మతం మార్పిడిని వ్యతిరేకించాలని, మన ధర్మాన్ని ఎప్పుడు కప్పుడు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, కాకవాడ సర్పంచ్ కొమరం పండు దొర, విడేల సామయ్య బచ్చేల జక్కమయ్య, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, బొగ్గుల కాటం రెడ్డి షర్మిక ప్రకాష్ రావు, కొమరం పండు దొర, రామసేన సభ్యులు బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, పసల గణేష్, అర్జున్, కరణం కోటేశ్వరరావు, పెనుగంటి సురేష్, కందిగట్ల మూర్తి, అంబటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.